విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

ఆదివారం 26 జనవరి 2025 8 పేజీలు

ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది

- ప్రజాస్వామ్య పరిరక్షణలో యువత పాత్ర కీలకం
- యువత ఓటర్లుగా పేరు నమోదు చేసుకోవాలి
- కలెక్టర్ జి. లక్ష్మీశ, సీపీ రాజశేఖర్‌బాబు

విశాలాంధ్ర-విజయవాడ : ప్రజాస్వామ్య పురోగమణానికి ఓటు పునాది వంటిదని ప్రతి ఒక్కరూ వినియోగించుకుని ప్రజా స్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని యువత తప్పనిసరిగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ, నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి. రాజశేఖర్‌బాబు కోరారు. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడ పాత ప్రభుత్వ ఆసుపత్రి నుండి ప్రారంభమైన అవగాహన ర్యాలీని కలెక్టర్, సిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు అమ్యులమైనదని ప్రజాస్వామ్య సామాజంలో పౌరుడికి ఉన్న అత్యంత శక్తివంతమైన అహింసా సాదనం ఓటు హక్కు అన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పుటి నుండి మన రాజ్యాంగం పౌరులందరికి సమాన ఓటు హక్కును కల్పించిందన్నారు. అర్హత, మతం, కులం, జాతి వంటి వివక్షతలకు తావులేకుండా పొందిన ఓటు హక్కును పవిత్ర హక్కుగా పరిగణించాలన్నారు. ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యం కోసం దేశంలోని యువత అత్యంత చిత్తశుద్దితో ఓటు హక్కును వినియోగించుకుని ఇతరలకు స్ఫూర్తిగా నిలవాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎటువంటి ప్రభావం లేకుండా దేశాన్ని ప్రపంచ దేశాలలో శక్తివంతమైన దేశంగా నిలబెట్టడంలో ఎన్నికల వ్యవస్థ కీలక పాత్ర వహిస్తుందన్నారు. 1950వ సంవత్సరంలో ఏర్పాట్కైన భారత ఎన్నికల సంఘం వ్యవస్థాపక రోజైన జనవరి 25వ తేది జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకోవడం అనందదాయకమన్నారు.

నేడు ప్రజా సంఘాల ర్యాలీ

రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి

విశాలాంధ్ర-నరసరావుపేట : ఈ నెల 26న నరసరావుపేటలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర గ్యారెంటీ చట్టం కోసం జరిగే కర్షక, కార్మిక, ప్రజా సంఘాల ర్యాలీను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము పిలుపునిచ్చారు. శనివారం నరసరావుపేటలోని సీపీఎం కార్యాలయంలో అఖిలపక్ష కర్షక, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతుల వ్యతిరేక కార్మిక వ్యతిరేక చట్టాలపై పోరాటాన్ని నిర్వహిస్తున్నామని ముఖ్యంగా -మిగతా 2 లో ...

ఆటో కార్మికుల హామీలు విస్మరించొద్దు

- ప్రతి సంవత్సరం రూ.15 వేలు సాయమందించాలి
- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా హనుమంతరావు
- జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా ఆకిటి, మంగా

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను విస్మరించకుండా ప్రతి హామీని అమలు జరపాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా హనుమంతరావు కోరారు. ముఖ్యంగా ఆటో కార్మికులకు ప్రతి సంవత్సరం రూ.15 వేలు ఆర్థిక సాయం చేస్తామన్న వాగ్దానం నెరవేర్చాలన్నారు. గుంటూరు మల్లయ్యలింగం భవన్‌లోని ఏఐటీయూసీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్న ఆటో కార్మికులకు ఇచ్చిన ఎన్నికల వాగ్ధానాలను అమలు చేయకపోవడం శోచనీయమని అన్నారు. ప్రజా రవాణా ద్వారా పన్నుల రూపంలో కోట్లాది రూపాయాలు చెల్లిస్తూ ప్రభుత్వానికి -మిగతా 2 లో ...

10న కలెక్టరేట్‌లో ఇళ్ల స్థలాల కోసం అర్జీలు 2 లో..

28న బి.ఎల్. నారాయణకు తుమ్మల స్మారక సాహితీ పురస్కారం 3 లో..

గంజాయి కేసులో 12 మంది అరెస్టు 6 లో..

కలుషిత జలం.. కన్నుమూసిన మీనం 7 లో..

గణతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం

కలెక్టర్ బాలాజీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : మచిలీపట్నం పోలీస్ పెరెడ్ గ్రౌండ్స్‌లో ఆదివారం నిర్వహించే76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు చేపట్టిన ఏర్పాట్లను శనివారం కృష్ణా జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ, డీఆర్ఓ కె. చంద్రశేఖర రావు, ఆడిషనల్ ఎస్పీలు బి. సత్యన్నారాయణ, ఎన్‌వి నాయుడు లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రోటోకాల్ ప్రకారం సిట్టింగ్ ఏర్పాట్లు ఉండాలని, వివిఐపి, వీఐపి, పబ్లిక్, జిల్లా అధికారు లకు ప్రత్యేక గ్యాలరీ ఏర్పాట్లను పరిశీలించి సూచనలు చేశారు. ఈ నెల 26వ తేదీ ఆదివారం నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉదయం 9 గంటలకు జాతీయ పతాకావిష్కరణ, అనంతరం పోలీస్ దళాలచే గౌరవ వందన స్వీకరణ, అనంతరం సందేశం ఉంటుందన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

నేడు ప్రజా సంఘాల ర్యాలీ

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర గ్యారెంటీ చట్టం చేయాలని డాక్టర్ స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలని, 2014వ సంవత్సరంలో నరేంద్ర మోదీ రైతులకు కార్మికులకు యువకులకు ఇచ్చిన హామీలను పదేళ్లు దాటిన ఇప్పటికీ నెరవేర్చలేదని వీటన్నిటిపైన ఈ నెల 26వ తేదీ రిపబ్లిక్ డే రోజున అఖిలపక్ష రైతు సంఘాలు కార్మిక సంఘాలు ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో నరసరావుపేట మార్కెట్ యార్డ్ వద్ద నుంచి గాంధీ పార్కు వరకు నిర్వహించే వాహన ర్యాలీలను జయప్రదం చేయాలని అన్నారు. ఈ సమావేశానికి రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాల్‌రావు అధ్యక్షత వహించగా ఏఐటీయూసీ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయనాయక్, ప్రజా సంఘం రైతు నాయకులు రెడ్ బాష, సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఏ.మారుతి వరప్రసాద్, సీపీఎం జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్, ఏఐవైఎఫ్ నరసరావుపేట నియోజకవర్గ కార్యదర్శి వైదన వెంకట్, కార్మిక నాయకులు ఉప్పలపాటి రంగయ్య, షేక్ చిన్న సైదా తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఆటో కార్మికుల హామీలు విస్మరించొద్దు

ఆదాయం అందిస్తున్న ఆటో కార్మికుల పట్ల చిన్నచూపు తగదని అన్నారు. ఎన్నికల హామీలను నెరవేర్చకుండా వారికి అన్యాయం చేస్తున్నారని విమర్శిం చారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆటో నడిపే ప్రతి ఒక్క కార్మికుడికి రూ.15 వేలు ఆర్థిక సాయం ప్రభుత్వం అందించాలని, ఈ-చలానాలను రద్దు చేయాలని, జీఓ 21, 31లను రద్దు చేయాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఆటో కార్మికునికి రూ.10 వేలు పెన్షన్ ఇవ్వాలని తదితర తీర్మానాలను మహాసభ ఆమోదించడం జరిగిందని తెలిపారు.

నూతన నాయకత్వం ఎన్నిక: ఆటో కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ నెల 24న జరిగిన ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలో నూతన నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా మంగా శ్రీనివాసరావు, ఆకిటి అరుణ్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. సహాయ కార్యదర్శులుగా కూరాకుల రాంప్రసాద్, ఎండీ బాబర్, ఉపాధ్యక్షులుగా అడపా లక్ష్మీనారాయణ, షేక్ లాల్ బుడే తదితరులను ఎన్నుకోవడం జరిగింది. పలువురు నాయకులు నూతన నాయకత్వానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నిక కాబడిన నూతన నాయకత్వం రాబోయే రోజులలో గుంటూరు జిల్లాలో ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహించి ఆటో కార్మికుల కుటుంబాలకు న్యాయం జరిగే విధంగా తోడ్పాటు అందించాలని ఆకాంక్షించారు.

రేపు ఎస్ఆర్ శంకరన్ రిసోర్స్ సెంటర్ సందర్శన

విశాలాంధ్ర-చల్లపల్లి : కృష్ణా జిల్లా మోపిదేవిలోని బీసీ ఆశ్రమ వసతి గృహంలో ఏర్పాటు చేసిన ఎస్ఆర్ శంకరన్ రిసోర్స్ సెంటర్‌ను ప్రముఖులు సందర్శించనున్నారు. సోమవారం సాయంత్రం 5 గంటలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఎస్ఆర్ శంకరన్ మెమోరియల్ కమిటీ కన్వీనర్, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, మెమోరియల్ ట్రస్ట్ కో ఆర్డినేటర్ పుప్పాల చిన సాయిబాబు, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు సీహెచ్ కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ దళిత హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి బుట్టి రాయప్ప, కార్యదర్శి సంగుల పేరయ్య, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి ప్రధాన కార్యదర్శి పరిసేపోగు రాజేష్, ఇన్సాఫ్ కన్వీనర్ సయ్యద్ ఆఫ్సర్, గిరిజన సమైక్య నాయకురాలు లావూరి తీర్పి, మైత్రి స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ అనపర్తి గుప్త, ఎస్ఆర్ శంకర మెమోరియల్ ట్రస్టీ గూడెం శెట్టి వెంకటేశ్వర్లు , ట్రస్ట్ బోర్డు శ్రేయోభిలాషి జే బీ శ్రీధర్, బి సి వెల్ఫేర్ అధికారులతో పాటు రాష్ట్ర గిరిజన, దళిత, బి సి, మైనారిటీ సంఘాల నాయకులు, మహిళా సంఘాల నాయకులు తదితరులు ఎస్ ఆర్ శంకరన్ రిసోర్స్ సెంటర్ సందర్శనార్థం రానున్నారు.

10న కలెక్టరేట్‌లో ఇళ్ల స్థలాల అర్జీలు

విశాలాంధ్ర-చిలకలూరిపేట: అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు పక్కా గృహాల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇచ్చేవరకు సీపీఐ పోరాడుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎ మారుతీ వరప్రసాద్ అన్నారు. శనివారం సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదల నివేశన స్థలాల అర్జీల సమర్పణ ఫిబ్రవరి 10వ తేదీ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందజేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని గ్రామాలు, పట్టణాల నుంచి అర్జీదారులు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. జిల్లాలో పార్టీ సభ్యత్వ నమోదు, రెన్యువల్‌ను విస్తృతం చేయాలని సూచించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్‌పై వాట్సాప్ గ్రూపులలో నాగబైరు రామ సుబ్బాయమ్మ వ్యాఖ్యలపై ఖండన.. బహిష్కృత సీపీఐ చిలకలూరిపేట మాజీ ఇన్‌చార్జి కార్యదర్శి నాగబైరు రామ సుబ్బాయమ్మ పార్టీ జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వాట్సాప్ గ్రూపులలో వైరల్ చేయడాని సీపీఐ ఇన్‌చార్జి కార్యదర్శి తాళ్లూరి బాబురావు, కార్యవర్గ సభ్యులు తీవ్రంగా ఖండించారు. పార్టీ నుంచి తొలగించారనే కక్షతో తప్పుడు ప్రచారాలకు పూనుకుంటున్నారని సీపీఐ పేరుతో ఆమె చేస్తున్న కార్యక్రమాలకు, ఆమెను అనుసరిస్తున్న కొంతమందితోనూ సీపీఐ కు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. తప్పు చేసి బుకాయించటం, పార్టీ వ్యతిరేక కార్యకలపాలు నిర్వహించటం, వ్యక్తిగత దూషణలకు పాల్పడితే ఆమెపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

ఫిబ్రవరి 9న ఘనంగా అమరజీవి బొంతా దానియేలు వర్ధంతి..

ఫిబ్రవరి 9వ తేదీ మండలంలోని వేలూరు గ్రామంలోని అమరవీరుల స్థూపం వద్ద అమరజీవి బొంతా దానియేలు వర్ధంతిని నిర్వహించనున్నట్లు సీపీఐ ఏరియా ఇన్‌చార్జి కార్యదర్శి తాళ్లూరి బాబురావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా భారీ ప్రదర్శన , బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరు కానున్నారని వెల్లడించారు. సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ హుస్సేన్, కాసా రాంబాబు, ఏరియా పార్టీ సహాయ కార్యదర్శి బొంతా ధనరాజ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుభాని, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు, మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, నాయకులు అశోక్ సురభిరాజు, కందిమళ్ల వెంకటేశ్వర్లు, చౌటుపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

SBI స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఆర్‌ఏసిపిసి, డోర్ నెం.26-1-52, కన్నావారితోట, గుంటూరు-522004.
ఫోన్ : 0863-2337730, మెయిల్ ఐడి : sbi.05256@sbi.co.in

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8(6) ప్రకారం జారీ చేయడమైనది.

టు,
ఋణగ్రహీతలు: **1. శ్రీ తొట్టెంపూడి అశోక్ కుమార్, తండ్రి:** అబ్రహం, డోర్ నెం.125-182, ఫ్లాట్ నెం.401, శ్రీనివాస టవర్స్, అమరావతి రోడ్డు, లాం ఫామ్ దగ్గర, గోరంట్ల, గుంటూరు-522034, **2. శ్రీమతి తొట్టెంపూడి చైతన్య, భర్త: అశోక్ కుమార్,** డోర్ నెం.125-182, ఫ్లాట్ నెం.401, శ్రీనివాస టవర్స్, అమరావతి రోడ్డు, లాం ఫామ్ దగ్గర, గోరంట్ల, గుంటూరు-522034.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువకోవలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆర్‌ఏసిపిసి, గుంటూరు** యొక్క అధీకృత అధికారి **తేది.22-11-2024** న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.22-11-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.30,35,702/- (అక్షరాలా ముప్పై లక్షల ముప్పైఐదు వేల ఏడు వందల రెండు రూపాయలు మాత్రమే)** ప్లస్ కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, అనుకోకుండా సంభవించు ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొ॥నవి వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది **23-01-2025** న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీన నోటీసును**తేది.24-01-2025** న ఈనాడు **(తెలుగు దినపత్రిక) గుంటూరు జిల్లా ఎడిషన్ మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్ దినపత్రిక) విజయవాడ ఎడిషన్‌**లలో రూలు 8(2) ప్రకారం ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.22-11-2024** న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులను ఇ-వేలం/ పబ్లిక్ వేలంలో విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు/ కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

తనఖావుంచబడిన స్థిరాస్తి వివరములు

శ్రీమతి తొట్టెంపూడి చైతన్య భర్త: అశోక్ కు చెందిన తనఖావుంచబడిన ఆస్తులు.

షెడ్యూలు-ఎ: గుంటూరు జిల్లా, కొరిటెపాడు సబ్ జిల్లా, పూర్వం గోరంట్ల గ్రామ పంచాయతి, ప్రస్తుతం గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, 6వ బ్లాక్, గోరంట్ల డి.నెం.494/1 నందలి ఎ.1.80 సెంట్లలో ప్లాను ప్రకారం ప్లాట్ నెం.18,19,20,21 &22 నందలి 1076 చ॥గ॥ల విస్తీర్ణంలో **"శ్రీనివాస టవర్స్"** పేరుతో నిర్మించబడిన అపార్ట్‌మెంట్‌కు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.23-65'6"; **దక్షిణం:** 40 అ॥ల వెడల్పు గల రోడ్డు-150'0"; **పడమర:** ప్లాట్ నెం.17-63'6"; **ఉత్తరం:** సురేష్ వగైరాలకు చెందిన ప్లాట్లు-150'0". **ఈ హద్దుల మధ్య 1076 చ॥గ॥లు లేదా 899.68 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం అందులో**

షెడ్యూలు-బి: (డి.05-02-2020 నాటి రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.470/2020 ప్రకారం) పైన తెలిపిన షెడ్యూలు-ఎ ఆస్తి నందు అవిభాజిత, అనిర్దేశిత మరియు విభజించుటకు వీలు లేని 58.02 చ॥గ॥ల లేదా 48.51 చ॥మీ॥ల విస్తీర్ణము మరియు **"శ్రీనివాస టవర్స్"** అపార్ట్‌మెంట్ లోని మూడవ అంతస్తు నందు 1229 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా (కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్ ఏరియాతో కలిపి), కామన్ పార్కింగ్, స్టిల్ట్ ఫ్లోర్ నందు ఒక కార్ పార్కింగ్ ఏరియాతో పాటు, అన్ని కామన్ మరియు ఉమ్మడి హక్కులు, సౌకర్యములు, అన్ని అనుభుక్తపు హక్కులతో పాటుగల ఫ్లాట్ నెం.401 కి సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** శూన్యాకాశము, **దక్షిణం:** శూన్యాకాశము, **పడమర:** ఉమ్మడి వరండా, ఉమ్మడి మెట్ల మార్గము మరియు శూన్యాకాశము, **ఉత్తరం:** శూన్యాకాశము.

ప్రదేశం : గుంటూరు, తేది : 24-01-2025 సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆర్‌ఏసిపిసి, గుంటూరు.

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda గుంటూరు బ్రాంచి
రాజీవ్‌గాంధీ భవన్, హిందూ కాలేజి దగ్గర, గుంటూరు-522004.
ఫోన్ : 0863- 2224775, మెయిల్: guntur@bankofbaroda.com

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8(6) ప్రకారం జారీ చేయడమైనది.

ఋణగ్రహీతలు: 1) మెస్సర్స్ శ్రీలక్ష్మి ట్రేడర్స్, యజమానురాలు : శ్రీమతి సక్కుర్తి వసుమతి, డి.నెం.4-4-92, 2వ వీధి, చంద్రమౌళి నగర్, మహాలక్ష్మి నిలయం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007. మరియు : **రిజిష్టర్ ఆఫీస్ అడ్రస్ : ఎ) గొడౌన్ అడ్రస్: కేరాఫ్: శ్రీ గిరి కాటన్ ట్రేడర్స్,** నెం.1136, శ్రీరామ్ కాటన్ జిన్నింగ్ మిల్, సూర్యదేవర పేట, ఏటుకూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522017, **2) శ్రీమతి సక్కుర్తి వసుమతి,** డి.నెం.4-4-92, 2వ వీధి, చంద్రమౌళి నగర్, మహాలక్ష్మి నిలయం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007. **హామీదారులు: 1) శ్రీ సక్కుర్తి వరప్రసాద్, అడ్రస్ :** డి.నెం.4-4-92, 2వ వీధి, చంద్రమౌళి నగర్, మహాలక్ష్మి నిలయం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007. **2) మెస్సర్స్ శ్రీలక్ష్మి శ్రీనివాస కాటన్ ట్రేడర్స్, తరఫున పార్టనర్స్ : 1) శ్రీ సక్కుర్తి వరప్రసాద్, 2) శ్రీమతి సక్కుర్తి వసుమతి,** రిజిష్టర్డ్ ఆఫీస్: డి.నెం.4/141, నల్లపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522005. **3) శ్రీ సక్కుర్తి వరప్రసాద్, మేనేజింగ్ పార్టనర్ : మెస్సర్స్ శ్రీ లక్ష్మి శ్రీనివాస కాటన్ ట్రేడర్స్, రిజిష్టర్డ్ ఆఫీస్:** డి.నెం.4/141,నల్లపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522005. **4) శ్రీమతి సక్కుర్తి వసుమతి మేనేజింగ్ పార్టనర్, మెస్సర్స్ శ్రీ లక్ష్మి శ్రీనివాస కాటన్ ట్రేడర్స్, రిజిష్టర్డ్ ఆఫీస్:** డి.నెం.4/141, నల్లపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522005.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువకోవలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **బ్యాంక్ ఆఫ్ బరోడా, గుంటూరు బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి **తేది. 22-05-2024** న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **ది.19-05-2024** నాటికి **రూ.5,58,88,118.56 పై॥ (అక్షరాల ఐదు కోట్ల యాభై ఎనిమిది లక్షల ఎనభై ఎనిమిది వేల నూట పద్దెనిమిది రూపాయలు మరియు పైసలు యాభై ఆరు మాత్రము) ప్లస్ ది.20-05-2024 నుండి వర్తించని వడ్డీ ప్లస్ జమకూడని వడ్డీ ప్లస్ ఇతర ఛార్జీలు** వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 4 మరియు/లేదా రూల్ 8 ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది **20-08-2024** న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీన నోటీసును **తేది.21-08-2024** న వాడుక **భాష మరియు ఇంగ్లీషు** దినపత్రికలలో రూలు 8(1) & 8(2) ప్రకారం ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.22-05-2024** న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు ఇ-వేలం/ పబ్లిక్ వేలంలో విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు/ కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తి వివరణ

గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్‌డివిజన్, నల్లపాడు గ్రామపంచాయతీ ఏరియా, అసెస్‌మెంట్ నెం.824, డి.నెం.606, డోరు నెం.4-141, డి.నెం.606 నందు **మెస్సర్స్ శ్రీ లక్ష్మి శ్రీనివాస కాటన్ ట్రేడర్స్ తరఫున పార్టనర్స్ శ్రీ సక్కుర్తి వరప్రసాద్ మరియు శ్రీమతి సక్కుర్తి వసుమతికి** చెందిన ఎ.3-49 సెంట్లు లేదా 16891.6 చ॥గ॥ (ఎస్.సి.నెం.H.T/G.N.T/273, ప్రస్తుత కనెక్షన్‌లు) విస్తీర్ణముగల ఇండస్ట్రీయల్ భూమి మరియు అందులో అన్ని అనుభుక్తపు హక్కుతో గల బిల్డింగ్(ఎసిసి గోడౌన్)నకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** భాస్కర్ కాటన్ మిల్స్‌కు చెందిన ఆస్తి 605'-00", **దక్షిణం:** దుగ్గెంపూడి వెంకటరెడ్డి మరియు ఇతరులకు చెందిన ఆస్తి 253'-00", **పడమర :** చైతన్య పాల్వరైజింగ్ మిల్స్‌కు చెందిన ఆస్తి 596'-00", **ఉత్తరం:** శ్రీనివాస కాలనీకి చెందిన కొంత ఆస్తి 102', 30' వెడల్పుగల రోడ్డు 30' మరియు మరలా శ్రీనివాస కాలనీ 124', మొత్తం 256'-00".

ఈ నోటీసు బ్యాంకువారికి ప్రస్తుతము అమలు లోనున్న ఇతర చట్టబద్ధమైన హక్కులకు భంగము వాటిల్లకుండా జారీచేయబడినది.

స్థలం: గుంటూరు
తేది : 18-01-2025
సం/- చీఫ్‌మేనేజర్ & అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా.

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda గుంటూరు బ్రాంచి
రాజీవ్‌గాంధీ భవన్, హిందూ కాలేజి దగ్గర, గుంటూరు-522004.
ఫోన్ : 0863- 2224775, మెయిల్: guntur@bankofbaroda.com

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8(6) ప్రకారం జారీ చేయడమైనది.

టు,
ఋణగ్రహీతలు: 1) మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వర ఎంటర్‌ప్రైజెస్ తరఫున యజమాని : **శ్రీ సక్కుర్తి వరప్రసాద్, రిజిష్టర్డ్ ఆఫీస్ చిరునామా :** డి.నెం.4/141, అసెస్‌మెంట్ నెం.1021128143, నల్లపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522005, **కేరాఫ్ చిరునామా : మెస్సర్స్ శ్రీ గిరి కాటన్ ట్రేడర్స్,** నెం.1136, శ్రీరామ్ కాటన్ జిన్నింగ్ మిల్, సూర్యదేవర పేట, ఏటుకూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522017, **శ్రీ సక్కుర్తి వరప్రసాద్ (యజమాని), చిరునామా :** డి.నెం.4-4-92, 2వ వీధి, చంద్రమౌళి నగర్, మహాలక్ష్మి నిలయం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007 మరియు **హామీదారులు : 1) శ్రీమతి సక్కుర్తి వసుమతి, చిరునామా :** డి.నెం.4-4-92, 2వ వీధి, చంద్రమౌళి నగర్, మహాలక్ష్మి నిలయం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007, **2) మెస్సర్స్ శ్రీ లక్ష్మి శ్రీనివాస కాటన్ ట్రేడర్స్, తరఫున పార్టనర్స్ : 1) శ్రీ సక్కుర్తి వరప్రసాద్, 2) శ్రీమతి సక్కుర్తి వసుమతి, రిజిష్టర్డ్ ఆఫీస్:** డి.నెం.4/141, నల్లపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522005, **3) శ్రీ సక్కుర్తి వరప్రసాద్, మేనేజింగ్ పార్టనర్ : మెస్సర్స్ శ్రీ లక్ష్మి శ్రీనివాస కాటన్ ట్రేడర్స్, రిజిష్టర్డ్ ఆఫీస్:** డి.నెం.4/141,నల్లపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522005, **4) శ్రీమతి సక్కుర్తి వసుమతి, మేనేజింగ్ పార్టనర్ : మెస్సర్స్ శ్రీ లక్ష్మి శ్రీనివాస కాటన్ ట్రేడర్స్, రిజిష్టర్డ్ ఆఫీస్:** డి.నెం.4/141, నల్లపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522005.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువకోవలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** యొక్క అధీకృత అధికారి **తేది.09-05-2024** న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.05-05-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.4,59,23,371.94 పై॥ (అక్షరాల నాలుగు కోట్ల యాభైతొమ్మిది లక్షల ఇరవైమూడు వేల మూడు వందల డెబ్బైఒక్క రూపాయలు మరియు పైసలు తొంభైనాలుగు మాత్రమే)** ప్లస్ **తేది.06-05-2024** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 4 మరియు/లేదా రూల్ 8 ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది **01-08-2024** న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీన నోటీసును **తేది.02-08-2024** న వాడుక **భాష మరియు ఇంగ్లీషు** దినపత్రికలలో రూలు 8(1) & 8(2) ప్రకారం ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.09-05-2024** న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు ఇ-వేలం/ పబ్లిక్ వేలంలో విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు/ కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

ఆస్తి వివరములు :

గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్‌డివిజన్, నల్లపాడు గ్రామపంచాయతీ ఏరియా, అసెస్‌మెంట్ నెం.824, డి.నెం.606, డోరు నెం.4-141 నందు **మెస్సర్స్ శ్రీ లక్ష్మి శ్రీనివాస కాటన్ ట్రేడర్స్ తరఫున పార్టనర్స్ శ్రీ సక్కుర్తి వరప్రసాద్ మరియు శ్రీమతి సక్కుర్తి వసుమతికి** చెందిన ఎ.3-49 సెంట్లు లేదా 16891.6 చ॥గ॥ల (ఎస్.సి.నెం.H.T/G.N.T/273, ప్రస్తుత కనెక్షన్‌లు) విస్తీర్ణముగల ఇండస్ట్రీయల్ భూమి మరియు అందులోని బిల్డింగ్ (ఎ.సి.సి. గోడౌన్) కు సంబంధించి అన్ని అనుభుక్తపు హక్కులతో సహా యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** భాస్కర్ కాటన్ మిల్స్‌కు చెందిన ఆస్తి 605'-00", **దక్షిణం:** దుగ్గెంపూడి వెంకటరెడ్డి మరియు ఇతరులకు చెందిన ఆస్తి 253'-00", **పడమర:** చైతన్య పల్వరైజింగ్ మిల్స్‌కు చెందిన ఆస్తి 596'-00", **ఉత్తరం:** శ్రీనివాస కాలనీకి చెందిన కొంత ఆస్తి 102', 30' వెడల్పుగల రోడ్డు 30' మరియు మరలా శ్రీనివాస కాలనీ 124', మొత్తం 256'-00". ఇది సదరు **చట్టము/ లేదా అమలులో ఉన్న ఏదైనా ఇతర చట్టం క్రింద బ్యాంక్‌కు లభించే ఇతర హక్కులకు ఎటువంటి పక్షపాతం లేకుండా ఉంటుంది.**

స్థలం : గుంటూరు, తేది : 18-01-2025 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,బ్యాంక్ ఆఫ్ బరోడా.

మంత్రి నారా లోకేష్‌కి సాయికృష్ణ స్వాగతం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: పెట్టుబడులు ఎవరిని అడిగితే కోడి గుడ్డు కథలు చెప్పే నాయకుల వికృత క్రీడతో 5 ఏళ్లలో నాశనమైన ఏపీ బ్రాండ్ ని నాలుగురోజుల్లో నిలబెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్, యువనేత మంత్రి నారా లోకేష్ అకుంఠిత కృషి వల్లనే సాధ్యపడిందని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ సంతోషం వ్యక్తం చేసారు. దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సమ్మిట్-2025 పర్యటన ముగించుకొని స్వదేశానికి విచ్చేసిన మంత్రి నారా లోకేష్‌ని గన్నవరం విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సాయి కృష్ణ మాట్లాడుతూ యువగళం మ్యానిఫెస్టో ద్వారా హామీ ఇచ్చిన 20 లక్షల ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనకు బాటలు వేస్తూ పుట్టిన రోజున కూడా కుటుంబసభ్యులతో జరుపుకోకుండా ఎముకలు కొరికే చలిలో రాష్ట్ర ప్రయోజనాలు యువత భవిష్యత్ ముఖ్యమని ముఖ్యమంత్రికి తోడుగా ఏపి ప్రతినిధిగా సమర్థవంతంగా పారిశ్రామికవేత్తలను ఒప్పించి భరోసా కల్పించడం అభినందనీయమని కొనియాడారు.

త్రిపురనేనిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: రజక కులాన్ని చాకలోడ అని అవమానకరంగా దూషిస్తూ టీవీ డిబేట్లో హీనంగా మాట్లాడిన ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, సినీ దర్శకులు, నటులు త్రిపురనేని చిట్టి బాబుపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని రజక వృత్తి ధోబీ ఘాట్ల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు చెన్నూరి చెన్నయ్య డిమాండ్ చేశారు. ప్రజా వేదిక కార్యక్రమంలో శనివారం శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ కొందరు అగ్రకులానికి చెందిన పెత్తందారులు మా కులస్తులను చాకలి, చాకలోడ అని కులం పేరుతో హేళనగా అవమానిస్తుంటే మా రజక కుల పెద్దలు జాతి ఆత్మగౌరవానికి పెంచే విధంగా రజక అనే పదాన్ని వాడుకలోకి తీసుకోవచ్చారు. తెలుగు దేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు రజకులను చాకలి, చాకలోడ అని కించపరిచే విధంగా ఎవరు మాట్లాడిన నేరం అని 2019లో కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. రజక కులాన్ని సభ్యసమాజంలో తక్కువ చేసి మాట్లాడే అగౌరవపరిచిన త్రిపురనేని చిట్టి బాబు పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరారు.

మాచర్ల రూరల్ ఎస్ఐగా రవిబాబు

విశాలాంధ్ర-మాచర్ల: మాచర్ల రూరల్ ఎస్సైగా పోపూరి రవిబాబు బాధ్యతలు చేపట్టారు. ఆయన నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో పని చేసి బదిలీపై శనివారం ఇక్కడకు వచ్చారు. ఎస్సై రవిబాబు మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి తన సేవలందిస్తానన్నారు. నిషేధిత గుట్కా, మట్కా, జూదం వంటి చట్ట వ్యతిరేక చర్యలకు ఎవరైనా పాల్పడితే ఎంతటి వారైనా సహించేది లేదన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై రవి బాబును సిబ్బంది అభినందించారు.

'ఎన్‌విఆర్'లో కంటివైద్య శిబిరం

విశాలాంధ్ర-తెనాలి : ఎన్.వి.ఆర్. ఇంజనీరింగ్ కళాశాలలో నన్నపనేని వెంకట్రావు వర్ధంతి సభ శనివారం జరిగింది. ఈ సందర్భంగా కళాశాలలో మ్యాక్సీ విజన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ నన్నపనేని సుధాకర్ మాట్లాడుతూ వెంకట్రావు ఎంతోమందికి ఆదర్శప్రాయులన్నారు. ఆయన 45వ వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించామని చెప్పారు. మ్యాక్సీ విజన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సిబ్బంది మొహమ్మద్ పాషా, కో ఆర్డినేటర్ రామాంజనేయులు మాట్లాడుతూ 400 మందికి పైగా కంటి పరీక్షలు చేశామని, వారికి తగిన సలహాలు సూచనలు ఇచ్చామన్నారు. ఈ అవకాశం కల్పించిన కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఏవో నన్నపనేని సుగుణ, వి.ఎస్.ఆర్. కళాశాల ప్రిన్సిపాల్ డా.రవీంద్రనాథ్, ఎన్.వి.ఆర్. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ వి.బి.యస్. ఆజయ్, వెంకట పవన్‌కుమార్, కళాశాలల అధ్యాపక సిబ్బందిం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

28న బి.ఎల్. నారాయణకు తుమ్మల స్మారక సాహితీ పురస్కారం

విశాలాంధ్ర-తెనాలి : పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు బి.ఎల్. నారాయణకు కామ్రేడ్ తుమ్మల వెంకట్రామయ్య స్మారక సాహితీ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నట్లు అభ్యుదయ రచయితల సంఘం గుంటూరు జిల్లా శాఖ ఉపాధ్యక్షుడు కనపర్తి బెన్‌హర్‌బాబు ప్రకటించారు. స్థానిక గాంధీనగర్‌లోని సిపిఐ కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం జరిగిన విలేకర్ల సమావేశంలో బెన్‌హర్ మాట్లాడుతూ గాంధీనగర్‌లోని కవిరాజు పార్కులోని శ్రీ వడ్లమూడి గోపాలకృష్ణయ్య స్మారక సీనియర్ సిటిజన్ భవనంలో ఈ నెల 28 మంగళవారం సాయంత్రం 5.30 గంటలకు జరిగే కార్యక్రమంలో అఖిల భారత అరసం అధ్యక్షుడు, కేంద్ర సాహిత్య అకాడెమీ పురస్కార గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ, సినీ మాటల రచయిత డాక్టర్ సాయిమాధవ్ బుర్రా, ప్రవాసభారతీయుడు, ప్రముఖ మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ బాబు ఆర్. వడ్లమూడి, అరసం రాష్ట్ర కార్యదర్శి వల్లూరు శివప్రసాద్ చేతులమీదుగా ఈ పురస్కారాన్ని బి.ఎల్. నారాయణకు అందిస్తున్నట్లు బెన్‌హర్ తెలిపారు. విలేకర్ల సమావేశంలో పాల్గొన్న ప్రముఖ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్, బాలసాహితీవేత్త షేక్ అబ్దుల్ హకీం జాని మాట్లాడుతూ మూడున్నర దశాబ్దాలుగా పత్రికారంగానికి ఎనలేని సేవలు అందించిన బి.ఎన్. నారాయణకు కామ్రేడ్ తుమ్మల సాహితీ పురస్కారాని ప్రకటించడం హర్షనీయమన్నారు. పాత్రికేయునిగానే కాక రచయితగా దివంగత ప్రముఖులపై 'జయహో మన తెనాలి', 'చరితార్థులు' అనేక పుస్తకాలను బి.ఎల్. రచించారు. గతంలో బి.ఎల్. నారాయణ కాళోజీ నారాయణ, వావిలాల గోపాలకృష్ణయ్య వంటి మహోన్నతులు అందుకున్న ప్రతిష్ఠాత్మకమైన గాడిచర్ల హరిసర్వోత్తమరావు పురస్కారాన్ని, పిల్లలమర్రి రాధాదేవి స్మారక రాష్ట్ర ఉత్తమ గ్రామీణ విలేకరి పురస్కారం, నార్ల వెంకటేశ్వరరావు-దేవినేని పురస్కారం, ప్రముఖ పాత్రికేయుడు జీఎల్ఎస్ గాంధీ స్మారక అవార్డులు అందుకున్నారని హకీం జాని తెలిపారు. ఈ నేపథ్యంలో పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. విలేకర్ల సమావేశంలో అరసం గుంటూరు జిల్లా అధ్యక్షుడు చెరుకుమల్లి సింగారావు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు బొల్లిముంత కృష్ణ, బుర్రా నరసింహ, ఆకుల శ్రీనివాసరావు, వి. వెంకటేశ్వరరావు, కె. నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

'మనోపరివర్తన మహోత్సవం'

విశాలాంధ్ర-దుగ్గిరాల : శృంగారపురంలోని పునీత పౌలు మనోపరివర్తన మహోత్సవ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఆర్సీఎం చర్చి వద్ద జనవరి పండుగ వేడుకను నిర్వహించుకున్నారు. గత 115 సంవత్సరాల నుంచి గ్రామంలో పండుగని నిర్వహిస్తారని సంఘస్తులు తెలిపారు. జనవరి పండుగ సందర్భంగా విచారణ గురువు నల్లపాటి శౌరి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. సహాయ విచారణ గురువులను సన్మానించారు. అదేవిధంగా గీతాలను ఆలపించారు. దీంతో దళితవాడలో పండుగ వాతావరణం నెలకొంది. సహాయ విచారణ గురువు కందుల అశోక్ కుమార్, పలువురు ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వృద్ధులు, పేదలకి దుప్పట్లు పంపిణీ చేశారు. సంఘస్తులకు విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు.

వ్యాధుల నియంత్రణకే పశు ఆరోగ్య శిబిరాలు

విశాలాంధ్ర-ఈపూరు : పశువుల ఆరోగ్యానికి, పాల ఉత్పాదకతను పెంచడానికి, వ్యాధులను నియంత్రించడానికి, పశుపోషణ ఖర్చులు తగ్గించడానికి, రైతుకు ఆర్థిక అండను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసినట్లు ముప్పాళ్ళ పశు వైద్యాధికారిణి ఎం.సునీత అన్నారు. మండలంలోని పోనుగోటివారిపాలెం గ్రామంలో శనివారం ఉచిత పశు ఆరోగ్య వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచి వడ్లమూడి రాఘవయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అయ్యావుల శ్రీనివాసమూర్తి పర్యవేక్షణలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారిని ఎం.సునీత మాట్లాడుతూ ఉచిత పశు ఆరోగ్య శిబిరాలలో పశువైద్యులు పరీక్షించి ఉచితంగా వైద్య సేవలు అందిస్తారని గర్భకోశ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి తగు వైద్యం అందించడం జరుగుతుందని పశువులకు, దూడలకు, వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. పోనుగోటివారిపాలెం గ్రామంలో 62 గేదెలకు ఆరోగ్య పరీక్షలు 31 గేదెలు 500 గొర్రెలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది కె.నాగేశ్వరరావు, సిద్దయ్య, సాంబశివరావు, అరవింద్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం : జడ్జి శ్రీనివాస్ కళ్యాణ్

విశాలాంధ్ర-మాచర్ల: మార్చి 8న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ వేదికలో మరిన్ని కేసులు పరిష్కారమయ్యేలా పోలీసులు, న్యాయవాదులు కృషి చేయాలని స్థానిక మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు అదనపు జూనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ కళ్యాణ్ కోరారు. శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. జడ్జి శ్రీనివాస్ కళ్యాణ్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న కేసులను త్వరిత గతిన పరిష్కరించేందుకు అధికారులు ముందుకు రావాలన్నారు. న్యాయవాదులు, పోలీసులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరు సిటీ, మల్లికార్జునపేట 5వ లైను, డోర్.నెం.7-17-428 కాపురస్తులు బోళ్ల దశరథ రామయ్య గారి కుమారుడు వెంకటప్పయ్య దాస్ గారి సూచనల మేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నాక్లయింటు పేరుతో ది.22-01-2007న గుంటూరు యస్.ఆర్.ఓ.లో రిజిస్టర్ కాబడిన అస్సైన్‌మెంటు విక్రయ అగ్రిమెంటుతో కూడిన జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ దస్తావేజు నెం.1344/2007 ద్వారా గుంటూరు డి॥ & సబ్.డి॥, గోరంట్ల గ్రామం డి.నెం.159లో నెం.1వ ప్లాటు, నెం.1ఏ ప్లాటులలో ఉత్తరపు భాగము వెరసి చ.గ.200లు ఖాళీ నివేశన స్థలమును హక్కు కలిగి యున్నారు. అట్టి ఆస్తికి చెందిన పై తెలిపిన అస్సైన్‌మెంటు విక్రయ అగ్రిమెంటుతో కూడిన జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ దస్తావేజు నెం. 1344/2007 మరియు దాని ఒరిజినల్ దస్తావేజు నెం.8224/2001 యస్.ఆర్.ఓ. గుంటూరు లలో రిజిస్టరు కాబడిన దస్తావేజులను ఒక కవరులో పెట్టుకొని పెదకాకాని రిజిస్ట్రారు ఆఫీసు వద్దకు పని నిమిత్తం ది.24-01-2025న వెళ్ళుచూ పెదకాకాని సెంటర్‌లో జిరాక్స్ నిమిత్తం ఆగి మాసుకొనగా సదరు పై తెలిపిన దస్తావేజులు కనిపించలేదు. ఆ చుట్టు ప్రక్కల ఎంత వెతికినప్పటికినీ దొరికినవి కాదు. కావున సదరు దస్తావేజులు ఎవరికైనా దొరికినయెడల నాకు గానీ, నా క్లయింటుకు గానీ తెచ్చియివ్వగలరని అట్లుగాక సదరు దస్తావేజులను ఉపయోగించి ఎవరైనా అక్రమ లావాదేవీలు జరిపినచో నాక్లయింటు తీసుకొను చట్టపరమైన సివిల్ & క్రిమినల్ చర్యలకు బాధ్యులౌదురు.

వి. నాగేశ్వర రావు, అడ్వకేట్
నగరంపాలెం, గుంటూరు. సెల్ : 9032061847

28న విద్యుత్ అదాలత్

విశాలాంధ్ర-తెనాలి : కన్స్యూమర్ గ్రీవెన్సెస్ రెడ్రెసల్ ఫోరం విజయవాడ వారి ఆధ్వర్యంలో విద్యుత్ అదాలత్ అవగాహన సదస్సు ఈ నెల 28న నిర్వహించనున్నట్లు తెనాలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.వి.చిరంజీవి శనివారం విలేకర్ల సమావేశంలో తెలిపారు. తెనాలి, చెంచుపేట ఓవర్ బ్రిడ్జి పక్కన ఎస్ఎల్ఎస్ కళ్యాణ మండపంలో ఈ కార్యక్రమంల ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1.30గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. సిజిఆర్ఎఫ్ ఛైర్మన్ జస్టిస్ ఎన్. విక్టర్ ఇమ్మానుయేల్, ఫోరం సభ్యులు, సూపరింటెండెంట్ ఇంజనీర్ గుంటూరు, విద్యుత్ అధికారులు పాల్గొంటారని చెప్పారు. డివిజన్‌లోని విద్యుత్ వినియోగదారులు తమ ఫిర్యాదులను రాత పూర్వకంగా సర్వీసు కనెక్షన్ నంబర్, పూర్తి అడ్రస్, సెల్ నెంబర్‌తో అర్జీ ఇచ్చి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. విద్యుత్ అంతరాయలు, హెచ్చు తగ్గులు, మీటరు సమస్యలు, బిల్లుల సమస్యలు, విద్యుత్ సరఫరాకు సంబంధించిన ఇతర అన్నీ సమస్యలను పరిష్కరిస్తారని అన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

పోయినవి

గుంటూరు జిల్లా, పెదనందిపాడు మండలం మరియు గ్రామం, డోరు నెం.6-166రు కాపురస్తులు **కొల్లా శ్రీరాములు గారి కుమారుడు కొల్లా వెంకటేశ్వర్లు (సెల్: 9052718142)** అను నేను తెలియజేయునది. నా పేరుకు రిజిస్టరు కాబడిన విక్రయ **దస్తావేజు నెం.531/2009** మరియు **భూమి పట్టాదార్ పాస్‌బుక్ పట్టా నెం. 1969 ఒరిజినల్స్‌ను ది.24-01-2025**న నా ఇంటి వద్ద నుండి పెదనందిపాడు సెంటర్‌కు జిరాక్సు నిమిత్తం టూవీలర్‌పై వెళ్లుచుండగా మార్గమధ్యంలో ఎక్కడో పడిపోయినవి. ఇవి ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటులు అయిన కెవి రంగారెడ్డి జిల్లా, బండ్లగూడ, తట్టి ఖానా, నాగోలు, రోడ్ నెం.3, సాయి నగర్ కాలనీ, హౌస్ నెం.2-3-523/ఏ రు కాపురస్తులు కళ్యాణి శివ కుమార్ గారి భార్య 1). **కళ్యాణి జ్యోతి** మరియు నెల్లూరు జిల్లా, కావలి, రాజీవ్ నగర్, బనానా గార్డెన్స్, కునపరాజు వారి స్ట్రీట్, డోరు నెం.1-10-14/35ఏ రు కాపురస్తులు మద్దూరి వెంకటేశ్వర్లు గారి కుమారుడు 2). **మద్దూరి శ్రీ హర్ష** గారల సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది.

గుంటూరు సిటీ, బ్రాడీపేట 6/18వ లైను, మున్సిపల్ పాత వార్డు నెం.2రు, కొత్త వార్డు నెం.5రు, బ్లాకు నెం.1రు, టియస్ నెం.26/1రు, 26/2, 48/1 మరియు 48/2ల్లు కలిసి భూమి మీద ఏకఖండముగా ఉన్న ఆస్తిలో 73.1/2 చదరపు గజముల స్థలము అందలి డోరు నెం.5-53-49రు, మున్సిపల్ అసెస్మెంట్ నెం.9347రూగా గల ఆర్‌సిసి దాబా యిల్లు ఆస్తి ది.13-07-2007న గుంటూరు సిటీ, బ్రాడీపేట 2వ లైను, 18వ అడ్డరోడ్డు, డోరు నెం.5-61-15రు కాపురస్తులు దేవ జాన్‌సుఖాకరరావు గారి కుమారుడు దేవ జోసెఫ్‌నిర్మల్‌ఆనంద్ మరియు వారి భార్య శ్రీమతి దేవ రాణిఆనంద్ గారల పేరిటకు జాయింటుగా శ్రీ గుంటూరు జిల్లా రిజిస్ట్రారు వారి కార్యాలయంలో విక్రయ దస్తావేజు నెం.10146/2007 రుగా రిజిస్టరు కాబడినది. సదరు ఆస్తికి చెందిన ఒరిజినల్ దస్తావేజు నెం. 10146/2007 రు మరియు లింకు దస్తావేజు నెం. 8579/1982రు లను దేవ జోసెఫ్‌నిర్మల్‌ఆనంద్ మరియు శ్రీమతి దేవ రాణిఆనంద్ గారలు ఇప్పటికే పోగొట్టుకున్నారు. అయినప్పటికీ ఇరువురి మధ్య కుదిరిన అంగీకారం మేరకు పైన పేర్కొన్న ఆస్తిని నా క్లయింటులు కొనుగోలు చేయుటకు సిద్ధపడినారు. ఇప్పటికే నా క్లయింటులు కొంత క్రయధనమును బయానాగా కూడా ఇచ్చియున్నారు. త్వరలో సదరు ఆస్తిని నా క్లయింటులు జాయింటుగా విక్రయ రిజిస్ట్రేషన్ చేయించు కొనున్నందున ఈ బహిరంగ ప్రకటన ద్వారా నేను తెలియజేయునది ఏమనగా సదరు ఆస్తి విషయమై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్న యెడల నాకు గానీ, నా క్లయింటులకు గానీ ఈ ప్రకటన ప్రచురితమైన తేదీ నుండి 15 దినములలోగా తెలియజేయగలరు. అలాగే సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల నాకు గానీ, నా క్లయింటుకు గానీ అందజేసిన యెడల తగు పారితోషికము ఇవ్వబడును. అట్లుకాక సదరు దస్తావేజును దుర్వినియోగపరిచిన యెడల నా క్లయింటులు తీసుకొను చట్టపరమైన చర్యలకు బాధ్యులగుదురు.

సయ్యద్ ఆసిఫ్ అలీ, అడ్వకేట్
కొబ్బాల్డ్‌పేట, గుంటూరు. 93941 55522

18 ఏళ్లు నిండిన వారు ఓటు హక్కు పొందాలి

విశాలాంధ్ర-నరసరావుపేట : జిల్లాలో 18 ఏళ్లు నిండిన యువత ఓటు హక్కు పొందాలని, ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి.అరుణ్‌బాబు అన్నారు. స్థానిక నరసరావుపేటలోని భువన చంద్రటౌన్ హాలులో శనివారం నిర్వహించిన 15వ జాతీయ ఓటరు దినోత్సవం వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2011వ సంవత్సరములో ఓటు హక్కు వినియోగం కల్పించేందుకు జాతీయ ఓటు హక్కు దినోత్సవం ప్రతి సంవత్సరం జనవరి 25న నిర్వహిస్తున్నామని అన్నారు. 2024లో జరిగిన సాధారణ ఎన్నికలలో అధికారుల కృషి అభినందనీయమని కొనియాడారు. జిల్లాలో 17.30 లక్షల ఓటు హక్కు పొందారని వారిలో నూతనంగా ఓటు హక్కు పొందిన వారు 21,095 మంది అందులో పురుషులు 9,371 మంది మహిళలు 11,731 మంది, ట్రాన్స్‌జెండర్లు ముగ్గురు ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో

రెవిన్యూ డివిజనల్ అధికారి మధు లత, మెప్మా అధికారి సిద్ధ లింగ మూర్తి, మునిసిపల్ కమిషనర్ జస్వంతరావు, మండల రెవిన్యూ అధికారి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. తొలుత 15 జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా సెల్ఫీ ఫొటోలో పాల్గొనారు.

ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు

జిల్లాలో ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు తెలిపారు. అందుకోసం ప్రతి నెల నాలుగో శనివారం ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీలకు ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తున్నామన్నారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నాలుగో శనివారం సందర్భంగా కలెక్టర్ అరుణ్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వెనుకబడిన వర్గాలు వారి సమస్యల కోసం ప్రత్యేకంగా చొరవ తీసుకొని ప్రతి నెల నాలుగవ శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశం ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ సూరజ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఓటర్ల దినోత్సవం

విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణలో స్కూల్ పీపుల్ లీడర్ (ఎస్.పి.ఎల్) ఎన్నిక జరిగింది. హెచ్ఎం హెవేల మాట్లాడుతూ. ప్రజాస్వామ్య పద్ధతిలో విద్యార్థులు వారి ఓటు హక్కు, పోలింగ్ ద్వారా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, సోషల్ ఉపాధ్యాయురాలు ఎం. సౌజన్య, గోవిందనాయక్, మహేంద్ర, కృష్ణ, పద్మావతి, రవి, బాలు, వెంకటేశ్వర్లు నాయక్ ,తదితర ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

దుగ్గిరాలలో...

15వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. తహశీల్దార్ ఐ.సునీత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముందుగా తహశీల్దార్ కార్యాలయం నుంచి పోలీస్‌స్టేషన్ మీదుగా ర్యాలీగా శివాలయం సెంటరుకు చేరుకొని, మానవ హారం నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కనకదుర్గ, ఆర్ఐ శివ త్రివేణి, జవహర్‌లాల్ నెహ్రూ, ఏఎస్ఓ టీవీ సూర్యనారాయణ కార్యాలయ సిబ్బంది చిట్టిబాబు,కీర్తి, జయకాంత్, అనిల్ వర్మ,ప్రవీణ్, శివన్నారాయణ, ఆశ, కార్యదర్శి వెంకట్రావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీకి పారిశ్రామిక రంగంపై దృష్టిపెట్టలేదు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గత వైసీపీ ప్రభుత్వం దోచుకోవడం.. దోచింది దాచుకోవడంపై పెట్టిన శ్రద్ధ ఏనాడు పారిశ్రామిక రంగంపై దృష్టి పెట్టలేదని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీ ఐడీసీ)చైర్మన్ దేగల ప్రభాకర్ ఆరోపించారు. ఈ మేరకు శనివారం అర్బన్ పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి హయాంలో నాలుగు సార్లు వరల్డ్ ఎకనామిక్ ఫోరం జరిగితే కేవలం ఒక్కసారి మాత్రమే జగన్‌రెడ్డి దావోస్ వెళ్ళాడన్నారు. అంతకుముందే చంద్రబాబుతో ఒప్పందాలు కుదుర్చుకున్న సంస్థలతోనే జగన్ రెడ్డి మరల దావోస్‌లో ఒప్పందాలు చేసుకున్నారు తప్ప కొత్త ఒప్పందాలు ఏమీ కుదర్చలేదన్నారు. జగన్ రెడ్డిని చూసి బెంబేలెత్తిపోయిన పారిశ్రామికవేత్తలే సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్ ఎక్కడికి వెళ్ళినా రెడ్ కార్పెట్ వేసి స్వాగతం పలికుతున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్రానికి రూ.5 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులతో సుమారు 50 కంపెనీలు రాష్ట్రానికి వచ్చాయన్నారు.

సమర్థ నాయకుల ఎంపికలో యువ ఓటర్లు కీలకం : సమరం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : భారత నిర్మాణంలో సమర్థవంతమైన నాయకుల ఎంపికలో యువ ఓటర్లు కీలకమని, యువత తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మాజీ జాతీయ అధ్యక్షులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ జి.సమరం అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిఐటి కళాశాల, జనచైతన్య వేదిక సంయుక్త ఆధ్వర్యంలో వివిఐటి ఆడిటోరియంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం శనివారం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ సమరం మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. వివిఐటి చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ విశిష్ట అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సామాజిక విశ్లేషకులు టి. ధనుంజయ రెడ్డి, వివిఐటి ప్రిన్సిపాల్ డాక్టర్ వై. మల్లికార్జున రెడ్డి, ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ భక్తసింగ్ పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించండి : ఎమ్మెల్సీ అప్పిరెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యంత : 'తలదించి నన్ను చదువు-నిన్ను తల ఎత్తుకునేలా చేస్తా' అన్న పుస్తకం పిలుపుని సవ్యంగా అర్థం చేసుకుని చక్కగా చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎమ్మెల్సీ, స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు లేళ్ళ అప్పిరెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు. స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుంటూరు నగరంలోని ప్రభుత్వ, మున్సిపల్ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎస్సెస్సీ మ్యాడల్ టెస్ట్ పేపర్-2025 పుస్తకం ఉచిత పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ నగర్‌లోని మున్సిపల్ పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన హాజరై స్వయంగా విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి బందా రవీంద్రనాథ్, ప్రతినిధులు డాక్టర్ పోలే ముత్యం, కంజుల సత్యనారాయణరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, కార్పొరేటర్లు పడాల సుబ్బారెడ్డి, షేక్ రోషన్, పాపతోటి అంబేద్కర్, బూసి రాజలత పాల్గొన్నారు.

కారంపూడి తహశీల్దారుగా వెంకటేశ్వర్లు నాయక్

విశాలాంధ్ర-కారంపూడి : కారంపూడి తహసీల్దార్‌గా ఆర్ వెంకటేశ్వర్లు నాయక్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తూ ఉద్యోగోన్నతి పొంది తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. ప్రతి సోమవారం ప్రజా సమస్య పరిష్కార వేదికలో భాగంగా సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు.

12వ పీఆర్సీని వెంటనే ప్రకటించాలి

విశాలాంధ్ర-వినుకొండ : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వినుకొండ శాఖ కార్యవర్గ సమావేశం బి.నాగేశ్వరరావు



అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ డి.వి.లింగయ్య మాట్లాడుతూ. 12వ పిఆర్సి కమిషన్‌ను వెంటనే ప్రకటించాలని, ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలు వెంటనే విడుదల చేయాలని 1-7-2023 నుండి అమలు చేసిన 12వ పే రివిజన్ కమిషన్, నేటికి కనీసం కమిటీ నియామకంతో ఈ కాలయాపనతో ఉద్యోగ ఉపాధ్యాయుల 12వ పి.ఆర్.సి ను 18 నెలల కాలాన్ని కోల్పోవాల్సి వచ్చింది. ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి ఎం. రవిబాబు మాట్లాడుతూ. ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలి అని ఆయన కోరారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు బి. రాము నాయక్, సహ అధ్యక్షులు కె. శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి డి. మస్తాన్, ట్రెజరర్ బి. ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు పదోన్నతులు కల్పించాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఎన్ఎస్పి ప్రాజెక్టు పరిధిలో పని చేస్తున్న ఉద్యోగులకు పదోన్నతి కల్పించాలంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్ఎస్పి ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్ బి.శ్యాం ప్రసాద్‌కు వినతి పత్రం శనివారం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం గుంటూరు జిల్లా కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ఎన్ఎస్పి ప్రాజెక్ట్ పరిధిలో పని చేస్తున్న ఉద్యోగులకు గత ఏడు సంవత్సరాల నుండి పదోన్నతులు కల్పించలేదని ఆవేదన వ్యక్తంచేశారు. స్పందించిన శ్యాంప్రసాద్ మాట్లాడుతూ అర్హులైన ఉద్యోగులకు పదోన్నతులు తప్పకుండా కల్పిస్తామని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఏపీ జిఈఏ గుంటూరు జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్‌బాషా, ఉపాధ్యక్షులు మురళీకృష్ణ, సంయుక్త కార్యదర్శి లక్ష్మీనారాయణ, నగరశాఖ ఉపాధ్యక్షులు నాగరాజు, బి. శ్రీనివాసరెడ్డి, నగరశాఖ కోశాధికారి శ్రీనివాస్, పెదకోటయ్య తదితరులు ఉన్నారు.

ఆధార్ ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-మాచర్ల: ఈ నెల 27 నుండి 30వ తేదీ వరకూ పట్టణ పురపాలక సంఘం పరిధిలో నిర్వహించనున్న ఆధార్ ప్రత్యేక క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ధూళిపాళ్ల వేణుబాబు కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని శుద్ధ గుంతల, లింగ బలిజ కాలనీల లోని సచివాలయాలలో ఆధార్ క్యాంపులను నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

వినుకొండ తహశీల్దార్ సురేష్‌కు పురస్కారం

విశాలాంధ్ర-వినుకొండ : రాష్ట్ర చీఫ్ సెక్రటరీ విజయానంద్ చేతుల మీదుగా వినుకొండ తహసీల్దార్ సురేష్ నాయక్‌కు ఘనంగా సత్కరించి మెమెంటోతో ప్రదానం చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్‌కు ప్రముఖులు, తోటి తహసీల్దార్, సహ ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం విజయవాడ లో ఉత్తమ అసిస్టెంట్ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఏఈఆర్ఓ)గా వినుకొండ మండల, పల్నాడు జిల్లా గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చేతుల మీదుగా పురస్కార సర్టిఫికేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక రెవెన్యూ కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

గుంటూరు తూర్పు ఎమ్మెల్యే దాడి హేయమైన చర్య

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఎమ్మెల్యే నసీర్ అహ్మద్‌పై దాడికి ప్రయత్నించడం హేయమైన చర్య అని టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి మహ్మద్ ఖలీలుద్దీన్ ఒక ప్రకటనలో అన్నారు. తెలుగుదేశం పార్టీలో ఉంటూ వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి కార్యక్రమాలపై రాజీలేని పోరాటం చేసి నిరంతరం ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ భరోసా ఇచ్చిన వ్యక్తి మహమ్మద్ నసీర్ అహ్మద్ అని అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంను జిల్లాలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని, దీనిని ఓర్వలేని కొంతమంది దాడికి ప్రయత్నించడం సిగ్గుచేటని అన్నారు. గౌరవ పదవిలో ఉన్న ప్రజాప్రతినిధిపై దాడికి దిగడం పట్ల అధికార యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు.

తాడికొండలో జాతీయ ఓటర్ల దినోత్సవం

విశాలాంధ్ర-తాడికొండ : నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ బీఎస్ఎస్‌బీ డిగ్రీ కళాశాలలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ కె.నసరయ్య మాట్లాడారు. ఓటర్లు మంచి పాలన అందించే పార్టీలను ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఓటు ఆయుధం మన చేతుల్లో ఉందన్నారు. ఈ సందర్భంగా పలువురు వృద్ధులు, వికలాంగులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మైత్రీ సాయం

విశాలాంధ్ర-మచిలీపట్నం: బందరుకోటలో ఇటీవల వాటాల శ్రీనివాసరావు కుటుంబానికి చెందిన పూరిల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన పూర్తిగా దగ్ధమైంది. దీంతో ఆ కుటుంబం సర్వ కోల్పోయింది. అప్పటినుండి వారు సాయం కోసం ఎదురుచూస్తున్నారని స్థానికుల ద్వారా తెలుసుకున్న మైత్రీ బృందం వెంటనే స్పందించి శనివారం వారికి అత్యవసరమైన వంట సామాగ్రి పాత్రలు, గ్యాస్ పొయ్యి మొదలైన 10 వేల రూపాయలు విలువ గల వస్తువులు వితరణ చేశారు. స్థానికులు, బాధిత కుటుంబ సభ్యులు మైత్రీ ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైత్రీ ఫౌండేషన్ కార్యదర్శి ద్వైపు రాధాకృష్ణ, గౌరవ సభ్యులు రామకృష్ణ మాస్టారు, వక్కంటి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

బీఎల్వోలకు బెస్ట్ అవార్డులు

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ మండలంలోని 54 పోలింగ్ కేంద్రాల అధికారులలో ముగ్గురికి బెస్ట్(ఉత్తమ) అవార్డులు శనివారం పంపిణీ చేశారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బిఎల్వోలు పి.ఉమామహేశ్వరరావు (188,కూచిపూడి) చప్పిడి రూప (211,యద్దనపూడి), శీలం అన్నామణి (235,కాజ)లను తహశీల్దార్ కే మస్తాన్ ప్రశంసాపత్రాల తోపాటు శాలువాలతో సత్కరించారు. తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో తహశీల్దార్, డిప్యూటీ తాసిల్దార్ సిహెచ్ రఘురాం, సీనియర్ అసిస్టెంట్ ఎల్.రామ మోహన రావు, ఆర్ఐ ఏ.విజయ దుర్గ, ప్రజా ప్రతినిధులు మొవ్వ ఏఎంసీ మాజీ చైర్మన్ మండవ రత్నగిరిరావు, పాల సొసైటీ అధ్యక్షులు మండ వ కోటేశ్వరరావు, బార్లపూడి నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు తాతినేని పూర్ణచంద్రరావు, బ్యాంకు విశ్రాంత అధికారి మండవ (బుజ్జి) కోటేశ్వరరావు, మండవ పిచ్చేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

మురుగు కాలువలో పడి వృద్ధుడి మృతి

విశాలాంధ్ర - గుడివాడ : వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని విజయవాడ మెయిన్ రోడ్డులో బేతవోలులోని ఆదిత్య వాటర్ ప్లాంట్ దగ్గర ఉన్న మురుగు కాలువలో గుర్తు తెలియని వృద్ధుడు పడి మృతి చెందినట్లు 1టౌన్ సిఐ కె.శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వృద్ధుడి వయస్సు సుమారు 70ఏళ్లు ఉంటుందన్నారు. తెలుపు రంగు మాసిన గడ్డంతో, నీలం రంగు చొక్కా నలుపు రంగు ప్యాంట్ ధరించినట్లు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి ఆచూకీ తెలిసిన వారు పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని పేర్కొన్నారు.

గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర-పెదపారుపూడి: గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించాలని ఎంపీడీవో టి సీతామహాలక్ష్మి శనివారం అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఏరియాలలో రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం, పరిశుభ్రత, తాగునీరు, తదితర అంశాలపై పూర్తిగా దృష్టి సారించి గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపించాలని కార్యదర్శులకు ఎంపీడీవో సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ వంగ శ్రీనివాస్ (వంశీ) పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పశుపోషకుల సంక్షేమమే లక్ష్యం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బంటుమిల్లి : పశుపోషణ భారంగా మారిన పాడిరైతులకు చేయూతనందించి పశు సంపదను పెంపొందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని నాగేశ్వర రావు పేట గ్రామంలో పశు సంవర్ధక శాఖ అధ్వర్యంలో సోమ వారం నుంచి ఈ నెల 31వరకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉచిత పశు ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాగిత మాట్లాడుతూ రైతుకు వ్యవసాయానికి అనుసంధానంగా ఉండే పశువులను అంతరించిపోకుండా వాటిని పరిరక్షించేందుకు కూటమిప్రభుత్వం ఉచితంగా పశువైద్య శిబిరాలను ఏర్పాటుచేసి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి రోగనిరోధక మందులను అందజేస్తుందన్నారు. పశుపోషకులకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ తగిన నిధులు కేటాయిస్తూ వారి ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటునందిస్తోందన్నారు. పశుపోషకులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పశు సంతతిని పెంపొందించుకోవాలన్నారు. పెదతుమ్మిడి పశువైద్యాధికారి స్ఫూర్తి మాట్లడుతూ ఉదయం 8 గంటల నుండి సిబ్బంది పశువులకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ఎ లలిత, ఏహెచ్ఏ రాజీవ్, గోపాలమిత్రులు నాగరాజు, రామచంద్ర రావు, రైతులు పాల్గొన్నారు.

చిత్రలేఖన పోటీలో కొమ్మారెడ్డి విద్యార్థినికి ద్వితీయ స్థానం

విశాలాంధ్ర-బంటుమిల్లి: జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని కృష్ణాజిల్లా విద్యాశాఖ నిర్వహించిన జిల్లాస్థాయి చిత్రలేఖన పోటీలో స్థానిక కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్ విద్యార్థిని ద్వితీయస్థానాన్ని సాధించిందని డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ ఓటర్ల దినోత్సవ జిల్లాస్థాయి చిత్రలేఖన పోటీలను మచిలీపట్నం, రుస్తుంబాద, మున్సిపల్ హైస్కూల్ నందు నిర్వహించారని తెలిపారు. ఈ పోటీలో కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్ విద్యార్థిని ఎన్.గీతికా ప్రియ (8వ తరగతి) చిత్రలేఖన జూనియర్స్ విభాగంలో జిల్లా ద్వితీయ స్థానాన్ని సాధించిందని తెలిపారు. శనివారం మచిలీపట్టణం కృష్ణాజిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో రెవెన్యూ అధికారుల చేతుల మీదుగా విద్యార్థినికి బహుమతి ప్రధానం చేశారన్నారు. ఆమెను పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్, కరస్పాండెంట్ శోభ, ప్రధానోపాధ్యాయులు ఎన్ శ్రీనివాసరావు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

ప్రైవేటు కన్సల్టెన్సీ వల్లే తమ బిడ్డల భవిష్యత్తు ప్రశ్నార్థకం:తల్లిదండ్రులు

విశాలాంధ్ర-విజయవాడ, (గాంధీనగర్): తమ బిడ్డల బంగారు భవిష్యత్తు కోసం ప్రైవేట్ కన్సల్టెన్సీని నమ్ముకుని విదేశాల్లో వైద్య విద్య కోసం తమ బిడ్డలను పంపితే నిలువునా మోసం చేసారని బాధిత తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ బిడ్డలను ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లకు విజ్ఞప్తి చేశారు. శనివారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశం బాధిత తండ్రికోట కరుణ కుమార్ మాట్లాడుతూ 2024 మే నెలలో ఎంబీబీఎస్ కోసం జార్జియా, దేశంలోని యూనివర్సిటీకి మా అబ్బాయి కోట కిరణ్ పాల్‌ని, దమ్ము మోహన్, దమ్ము ప్రశాంత్, అనే మధ్యవర్తుల ద్వారా ఆల్ఫా ఎడ్యుకేర్ అనే కన్సల్టెన్సీ సంస్థకు వెళ్ళామని చెప్పారు. అక్కడ నుంచి మా అబ్బాయిని జార్జియా యూనివర్సిటీకి పంపించారని,4 ఆడపిల్లలు, 3 అబ్బాయిలు, మొత్తం 7 మందిని పంపించారని, ఒక్కొక్క అభ్యర్థి ద్వారా 20 లక్షల రూపాయలు వసూలు చేశారని చెప్పారు. అక్కడ యూనివర్సిటీలో, ఫీజులు హాస్టల్ ఫీజులు కట్టకపోవడం వలన మా పిల్లలకు కాలేజీల నుంచి వెళ్ళిపొమ్మంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్లో భోజనాలు కూడా పెట్టడం లేదని మా పిల్లలు చెపుతుంటే మళ్ళీ మేము వాళ్ళకు డబ్బులు పంపించి కట్టిస్తున్నామని అన్నారు.

హెల్మెట్‌ధారణ తప్పనిసరి: ఎస్పై

విశాలాంధ్ర-కంచికచర్ల: ఎన్టీఆర్ జిల్లా నందిగామ వాహన దారులకు హెల్మెట్ సురక్షిత ప్రయాణానికి ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని కంచికచర్ల ఎస్సై బి.రాజు తెలిపారు. స్థానిక ఓసీ క్లబ్ జాతీయ రహదారి వద్ద హెల్మెట్ లేకుండా ప్రయాణం చేసే వారిని అవగాహన కల్పించారు.ఈ సందర్భం గా ఎస్సై బి రాజు మాట్లాడుతూ చాలామంది ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించని కారణంగానే రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్నారని తెలిపారు. హెల్మెట్ లేని కారణంగా తలకు తీవ్ర గాయాలయి ప్రాణాలు కోల్పోతున్నారని హెల్మెట్ ధరించడం తో కలిగే ప్రయోజనాలను వాహన దారులకి వివరించారు.తప్పనిసరిగా హెల్మెట్ ధరించి రోడ్డుపై ప్రయాణం చేసి గమ్యానికి చేరుకోవాలని తెలిపారు.యువత రోడ్డు ప్రమాదాల పై అవగాహన కలిగి ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనం నడప రాదని తెలిపారు.రోడ్డుపై ద్విచక్ర వాహనం వస్తే తప్పనిసరిగా హెల్మెట్ తోనే రావాలని తెలిపారు.అనంతరం మద్యం సేవించి, సీట్ బెల్ట్ లేకుండా వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు.రోడ్డు నిబంధనల ప్రకారం వాహనదారులు విరుద్ధంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్న ఆంధ్రప్రదేశ్ బాలబాలికల జట్లు

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పాఠశాల విద్యా శాఖ ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్, ఎన్టీఆర్ స్కూల్ గేమ్స్ సంయుక్తంగా విజయవాడలోని పటమట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) నందు నిర్వహిస్తున్న అండర్14 బాల బాలికల సెపక్ తక్రా పోటీలలో భాగంగా శనివారం లీగ్ పోటీలు పూర్తయ్యాయి. లీగ్ మ్యాచ్ ల కోసం 12 రాష్ట్ర జట్లులను నాలుగు గ్రూపులుగా విభజించారు. లీగ్ లలో అత్యంత ప్రతిభకనబరిచిన ప్రతి గ్రూపులో మొదటి రెండు స్థానాలు పొందిన జట్లు క్వార్టర్ ఫైనల్‌కి చేరుతాయి. క్వార్టర్ ఫైనల్‌కి చేరిన జట్లు బాలుర విభాగంలో ఆతిథ్య ఆంధ్రప్రదేశ్ జట్టుతో పాటు మణిపూర్, తమిళనాడు, పంజాబ్, గుజరాత్,ఢిల్లీ జట్లు క్వార్టర్ ఫైనల్ కి చేరుకున్నాయి. అలాగే బాలికల విభాగంలో ఆతిథ్య ఆంధ్రప్రదేశ్‌తో పాటు మణిపూర్ ,బీహార్, ఢిల్లీ, గుజరాత్, తమిళనాడు, తెలంగాణ జట్లు నాకౌట్ దశకు చేసుకున్నాయి .కాగా క్వార్టర్ ఫైనల్ తో పాటు సెమీఫైనల్ పోటీలు ఆదివారం ప్రారంభం అవుతాయి. ఆతిథ్య ఆంధ్రప్రదేశ్ బాలబాలికల జట్లు గ్రూప్ దశలో సత్తాచాటాయి ఆడిన రెండు మ్యాచ్ లలో ఘనవిజయం సాధించి తదుపరి రౌండ్ కి అర్హత సాధించాయి.

ఆర్ట్ ఆఫ్ గ్యాలరీలో వెంకయ్యనాయుడు

విశాలాంధ్ర-అవనిగడ్డ: మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడుతో కలిసి ఆర్ట్ ఆఫ్ గ్యాలరీలో ప్రముఖ పారిశ్రామిక వ్యక్త శ్రీనివాస్ పాల్గొన్నారు. హైదరాబాదులోని మాదాపూర్ కావూరి హిల్స్ లో గల స్టేట్ గ్యాలరీ ఆర్ట్‌లో విశ్రాంత చీఫ్ ఇంజనీర్ పి శ్రీనివాసరావు కుమార్తె పి వర్షిని ఇంగో మాటిక్ (ఏ సోలో హార్ట్ షో) కార్యక్రమాన్ని శనివారం వెంకయ్య నాయుడుతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. తాను గీసిన చిత్రాల గురించి వెంకయ్య నాయుడుకు వర్షిని వివరించగా ఎంతో నైపుణ్యంతో చిత్రాలను గీసిన వర్షిని నీ ఈ సందర్భంగా వికృతి శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్రముఖులు విశ్రాంతి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు,

ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్‌కు రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం

విశాలాంధ్ర-కూచిపూడి: నేషనల్ హెల్త్ సిస్టమ్స్ రిసోర్స్ సెంటర్ ఆదేశాలతో విచ్చేసిన వైద్యాధికారుల బృందం గత నెల నిర్వహించిన నేషనల్ క్వాలిటీ రెసిడెన్స్ స్టాండర్డ్స్‌లో కృష్ణాజిల్లాలోని మొవ్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిధిలో గల కూచిపూడి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్(విలేజ్ హెల్త్ క్లినిక్) ఆంధ్ర ప్రదేశ్ లోనే మొదటి స్థానంలో నిలిచింది. ఇదే విషయాన్ని పీ.హెచ్.సి వైద్యాధికారిణి సిహెచ్ మహిత పేర్కొన్నారు. డిసెంబరు 9వ తారీఖున వచ్చిన బృందం కూచిపూడి ప్రాథమిక ఉప కేంద్రంలో నిర్వహిస్తున్న ఏడు సర్వీస్ ప్యాకేజెస్‌ను పరిశీలించగా ఏఏఎంఎస్‌హెచ్‌సి కూచిపూడి (కృష్ణాజిల్లా) 92.97 శాతం స్కోర్ పొంది రాష్ట్రస్థాయిలో అగ్రగామిగా నిలిచినట్లు అధికారులు తెలిపారని పేర్కొన్నారు. రెండవ స్థానంలో కర్నూలు జిల్లాలోని సబ్ సెంటర్, మూడవ స్థానంలో నెల్లూరు లోని సబ్ సెంటర్లు నిలిచినట్లు పేర్కొంటూ కూచిపూడి సచివాలయంలో గల సబ్ సెంటర్ సిబ్బందిని అభినందించారు

యువత ఓటు హక్కు పొందాలి

విశాలాంధ్ర-పెనమలూరు: యువకులు ఓటు హక్కు పొందటంతో వ్యక్తిత్వం పెంపొందుతుందని పెనమ తహశీల్దార్ కె.గోపాలకృష్ణ అన్నారు.15 వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం ఉదయం సిద్ధార్థ డీమ్డ్ యూనివర్సిటీ నుండి తాడిగడప 100 అడుగుల రోడ్ వరకు విద్యార్థులతో ఓటు హక్కు ప్రాముఖ్యత వివరణ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ డీమ్డ్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ పర్చూరి వెంకటేశ్వరరావు, రవి చంద్ రిజిస్ట్రార్, తహశీల్దారు గోపాల కృష్ణ, వై.యస్.ఆర్.తాడిగడప పుర పాలక సంఘ కమీషనర్ భవానీ ప్రసాద్, నియోజకవర్గ ఎన్నికల ఉప తహశీల్దార్ రాజు మరియు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాటరీ ట్రై సైకిల్ పంపిణీ

విశాలాంధ్ర-అవనిగడ్డ: దివ్యాంగునికి విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా బ్యాటరీ ట్రైలర్లు శాసన సభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ చేతుల మీదగా యాక్సిడెంట్ బాధితునికి అందజేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలను 24 గంటలలో అమలు చేసి విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులు ప్రశంసనీయమని మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. గ్రామానికి చెందిన నిడుమోలు సుబ్బారావు అనే దివ్యాంగుడు తన సమస్యను వివరించగా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం వయోవృద్ధుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వాదరేవు కామరాజు అందజేశారు.

జాతీయ ఓటర్ల దినోత్సవం

విశాలాంధ్ర-వత్సవాయి : మండల కేంద్రమైన వత్సవాయిలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలతో ముగ్గుల పోటీలు, మానవహారం ర్యాలీ నిర్వహించారు. తహశీల్దార్ ప్రభ కుమార్, మండల విద్యాశాఖ అధికారి ఎల్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

నందిగామ : ప్రజా స్వామ్యంలో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకునేలా చేయటమే జాతీయ ఓటర్ల దినోత్సవ ఉద్దేశమని సర్పంచ్ చెరుకూరి హైమారావు అన్నారు. తొర్రగుడిపాడులో జాతీయ ఓటర్ల దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. సీనియర్ ఓటర్లను ఈ సందర్భంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఖాసిం, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బంటుమిల్లి : ఓటు హక్కు పొందడం, ఓటు వేయడం మనందరి బాధ్యత కావాలని మండల తహశీల్దార్ కాగిత పూర్ణచంద్రరావు అన్నారు. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. అనంతరం 20 సార్లకు పైగ ఓటు హక్కును వినియోగించుకున్న మల్ల బాల కోటేశ్వరరావును ఘనంగా సత్కరించి, విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఓలు గంగాజలరావు, రామకృష్ణ, కళాశాల వైస్ ప్రిన్సిపల్ దేవ జయరాజు ,అధ్యాపకులు హిమలినీదేవి ,సత్యరాజేష్ ,జ్యోత్స్న ,సుజాత ,చలం ప్రసాద్ ,రత్న ,కళాశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

చల్లపల్లి: జాతీయ ఓటర్ల దినోత్స వాన్ని శని వారం ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యాలయంలో సీనియర్ ఓటర్లను సన్మానించారు. ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. తహసీల్దార్ డి.వనజాక్షి, ఈఓ పి.వి.మాధవేంద్రరావు, వీఆర్వోలు మత్తి గోపాలకృష్ణ, మట్టా ఆంజనేయులు, బీఎల్వోలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



గుడివాడ : దేశ భవిష్యత్తు నిర్దేశించేది ఓటర్లని, అలాంటి ఓటు హక్కు విలువను ప్రతి ఒక్కరు గుర్తించాలని గుడివాడ ఆర్డీఓ బాలసుబ్రమణ్యం అన్నారు. శనివారం పట్టణంలో జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా గుడివాడ ఆర్డీవో కార్యాలయం నుండి ఎస్పీఎస్ మున్సిపల్ ఉన్నత పాఠశాల వరకు అధికారులు, విద్యార్థులు ఓటు విలువపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్పీఎస్ మున్సిపల్ పాఠశాలలో ఆర్డీవో బాలసుబ్రమణ్యం అధికారులు, విద్యార్థులు ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రామకోటేశ్వరరావు,అసిస్టెంట్ కమిషనర్ పి. శ్రీనివాస్, 2టౌన్ సీఐ చిన్నినాగ ప్రసాద్, ఆర్డీఓ కార్యాలయ ఏవో బాలాజీ, డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మి, ఆర్ఐ నాగబాబు, ఎంఈఓ బాలాజీ, గురురాజు హోమియో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమాదేవి, పాఠశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లోనూ రాణించాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గుడివాడ : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శనివారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్న నియోజకవర్గస్థాయి ప్రభుత్వ పాఠశాలల ఎన్టీఆర్ ట్రోఫీ స్కూల్ గేమ్స్& స్పోర్ట్స్ పోటీలను స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావుతో కలిసి పారంభించారు. అనంతరం క్రీడాకారులను ఎమ్మెల్యే పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా విద్యార్థులలో క్రమశిక్షణ, సమయపాలన, క్రీడా స్ఫూర్తి అలవడుతుందన్నారు. క్రీడాస్ఫూర్తి ద్వారా నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలను తేలికగా అధిగమించగలరన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థులు చదువుల్లో బాగా రాణించాలంటే ముందు బాడీ ఫిట్నెస్గా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో 2టౌన్ సిఐ దుర్గాప్రసాద్, స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్, టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, చేకూరు జగన్మోహనరావు, జనసేన ఇంచార్జి బూరగడ్డ శ్రీకాంత్, అంతర్జాతీయ కోకో రిఫరీ మడకా ప్రసాద్, పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.

పత్తితీతకు కూలీలు దొరక్క రైతులు గగ్గోలు

విశాలాంధ్ర- జి కొండూరు : తెల్ల బంగారంగా పిలువ బడే పత్తి తీతలకు కూలీలు దొరక్క రైతులు గగ్గోలు పెడుతున్నారు.ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం లోని జి కొండూరు, మైలవరం, ఇబ్రహీంపట్నం, రెడ్డిగూడెం మండలాల్లో ఈ వ్యవసాయ సీజన్లో వేలాది ఎకరాల్లో రైతులు పత్తి పంటను సాగు చేశారు. ఎక్కువ పెట్టుబడులు పెట్టుకున్నప్పటికీ దిగుబడి సక్రమంగా రాక రైతులు ఆర్థికంగా కృంగిపోయారు. ఉండగా ఇదిలా ఉండగా మాలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. పొలాల్లో పత్తి అధికంగా ఉన్నప్పటికీ కూలీలు ఆసక్తి చూపటం లేదు. సంక్రాంతి పండుగ పూర్తయినప్పటి నుండి కూలీలు పనులు చేయ డానికి ఆసక్తి చూపటం లేద నీ రైతులు ఆదాం, కుమారి, వెంకటేశ్వరావు, నారాయణ తదితరులు పేర్కొన్నారు. అలాగే కేజీ పత్తి తీయటానికి రూ 15 నుండి 20 రూపాయలు వరకు కూలీలు ఇస్తామన్న వారు స్పందించడం లేదని రైతులు అంటున్నారు. మైలవరంలో సీసీఐ కొనుగోలు కేంద్రం లేకపోవడం వల్ల గుంటూరు నుండి వచ్చే పత్తి బ్రోకర్లు అయిన కాడకి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు.

గంజాయి కేసులో 12 మంది అరెస్టు

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: గంజాయి కేసుల్లో 12 మంది అరెస్టు టాస్క్ఫోర్స్, లా అండ్ ఆర్డర్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. వీరి నుంచి సుమారు 23 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. విజయవాడ కమాండ్ కంట్రోల్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టాస్క్ఫోర్స్ ఏడీసీపీ ఎ.శ్రీనివాసరావు మాట్లాడుతూ కంకిపాడుకు చెందిన పెమ్మాడి మహేష్(27) (సస్పెక్ట్ షీట్), తన్నేరు రోహిత్ కుమార్(22), కాటూరి మహేష్(19), బొడ్డు ఉమేష్(23), (సస్పెక్ట్ షీట్), తాడిగడపకు చెందిన కొమ్మూరు సాయి కిరణ్(26) (రౌడీషీటర్), అయోధ్యనగర్కు చెందిన వల్లభనేని సాయి శ్రీరామ్(27) (సస్పెక్ట్ షీట్), భవానీపురానికి చెందిన షేక్.అక్బర్ బాషా(27) (సస్పెక్ట్ షీట్), గోసాలకు చెందిన పాలాన కిరణ్(33) (సస్పెక్ట్ షీట్), పోరంకికు చెందిన వెంకట తరుణ్(25) (రౌడీషీట్) లెనిన్నగర్కు చెందిన నాదెళ్ళ తరుణ్ చౌదరి(25) (సస్పెక్ట్ షీట్), మురళినగర్కు చెందిన షేక్ ఫాతిమా(54) పూర్ణానందంపేటకు చెందిన మురళి పండు(20)లను అరెస్టు చేశారు.వీరంతా సులభంగా డబ్బులు సంపాదించడానికి గంజాయిని అక్రమంగా కొనుగోలు చేసి వాటిని విజయవాడలోని పలు ప్రాంతాలలోని యువకులను అమ్ముతున్నట్లు గుర్తించామన్నారు. నిందితుల్లో ఎనిమిది మందిపై గతంలోనే పోలీసు షీట్లు ఉన్నాయని, గంజాయి కేసుల్లో అరెస్టు అయి జైలుకు వెళ్లి వచ్చారని తెలిపారు. వీరంతా ఆంధ్రా, ఒడిశా సరిహద్దుల్లోని గిరిజన ప్రాంతాలకు వెళ్లి అక్కడి నుంచి గంజాయిని తక్కువ డబ్బులకు కొనుగోలు చేస్తున్నారని అన్నారు. ఆ గంజాయిని అధిక డబ్బులకు విక్రయించడం ద్వారా వచ్చిన డబ్బులతో జల్సాలు చేసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో టాస్క్ఫోర్స్ పోలీసులు, లా అండ్ ఆర్డర్ పోలీసులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజ్యాంగ ప్రకటన కరపత్రాలు పంపిణీ

విశాలాంధ్ర- కంచికచర్ల: రాజ్యాంగం స్ఫూర్తిని ప్రతి పౌరునికి తెలియాలని ఉద్దేశంతో ఈ కరపత్రాలను పంచడం జరిగిందని ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ నందిగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మందా వజ్రయ్య తెలిపారు. ఏఐసిసి, పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, అనే కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు కంచికచర్ల పట్టణంలో చెవిటికల్లు సెంటర్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొర్రా కిరణ్ నందిగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మందా వజ్రయ్య పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించి, జాతీయ రహదారిపై పలు దుకాణాలలో బాటసారులకు రైతు బజార్లో రాజ్యాంగ ప్రకటన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొర్రా కిరణ్, మందా వజ్రయ్య మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా రాజ్యాంగంపై దాడులు జాతీయ నాయకులకు అవమాన పరిచే విధంగా మాట్లాడుతున్న ఈ బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతి పౌరుడుకి రాజ్యాంగ స్ఫూర్తి తెలిపేలా కంచికచర్ల పట్టణంలో జాతీయ రహదారిపై రైతు బజార్ నందు ప్రధాన సెంటర్లలో కరపత్రాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి పోతురాజు, ఏసు దాసు, చిలుకూరి సర్పంచ్ గొంది సురేష్, గింజుపల్లి అనిల్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొట్టారు రవిబాబు పాల్గొన్నారు.

ఫార్మసీ కళాశాల జాతీయ సదస్సు బ్రోచర్ ఆవిష్కరణ



విశాలాంధ్ర-గుడివాడ: స్థానిక గుడ్లవల్లేరు లోని వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల వారు అసోసియేషన్ ఆఫ్ బయోటెక్నాలజీ అండ్ ఫార్మసీ వారి అనుసంధానంతో ఈనెల 27వ తేదీన జాతీయ సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సు బయోటెక్నాలజీ బ్రేక్ త్రూస్ రీ డిఫైనింగ్ ఫార్మసీ త్రూ కటింగ్ ఎడ్జ్ రీసెర్చ్ అనే అంశంపై నిర్వహిస్తున్నారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ కె ఆర్ ఎస్ సాంబశివరావు వైస్ ఛాన్సలర్ మాంగల్యతాన్ విశ్వవిద్యాలయం జబల్పూర్ మధ్యప్రదేశ్ నుండి విచ్చేయ నున్నారు. గౌరవ అతిధిగా డాక్టర్ పి సుధాకర్ అసోసియేట్ ప్రొఫెసర్ బయోటెక్నాలజీ విభాగం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జున నగర్ నుండి విచ్చేయనున్నారు. ఈ సదస్సులో దాదాపు 500 మంది డెలిగేట్స్ పాల్గొననున్నారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ. లక్ష్మణ రావు తెలిపారు. ఈరోజు సద స్సుకు సంబంధించిన బ్రోచర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు డాక్టర్ ఎస్ కే అమీనాభి, డాక్టర్. పి. రవిష, డాక్టర్. టి ప్రశాంతి, డాక్టర్. టి బాలకృష్ణ, బి. సత్య శ్రీ, డాక్టర్ ఎ. సాయి ధాత్రి పాల్గొని బ్రోచర్ను ఆవిష్కరించారు.

241 గోకులం షెడ్లు నిర్మాణం

విశాలాంధ్ర - చల్లపల్లి: నియోజకవర్గంలో రూ.4.65 లక్షలతో 241 గోకులం షెడ్లు నిర్మిస్తున్నట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శనివారం చల్లపల్లి మండలం లక్ష్మీపురం శివారు పుచ్చగడ్డలో లబ్ధిదారుడు డొక్కు నాంచారయ్య ఉపాధి నిధులు రూ.2.30 లక్షలతో నిర్మించుకున్న 50 గొర్రెల గోకులం షెడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా గొర్రెలు, మేకల పెంపకందారులకు గోకులం షెడ్లు నిర్మించాల్సిన ఆవశ్యకత ఉందని గుర్తించి కూటమి ప్రభుత్వం గోకులాల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కోట విజయ రాధిక, ఎంపీటీసీ మాలెంపాటి శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ బోలెం నాగమణి, టీసీ అధ్యక్షులు గోరిపర్తి సుబ్బారావు, ఏపీఓ రాజ్ కుమార్, టీడీపీ నేత కనకమేడల వాసు తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

విశాలాంధ్ర - జగ్గయ్యపేట : పేట అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతూ విజయవాడలోని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణని వారి స్వగృహంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మరియు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మరియు మునిసిపల్ కౌన్సిలర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాలకు నిధులు కేటాయించాలని కోరారు. రెండు నెలల క్రితం అకాల వర్షాల కారణంగా ముంపుకు గురైన జగ్గయ్యపేట పట్టణంలోని వార్డులను ప్రత్యేక నిధులు కేటాయించి ఆదుకోవాలని, రోడ్లు, పైపులైన్లు, డ్రైన్లు మొదలుకొని చాలా వరకు పాడైపోయాయని సుమారు 14 కోట్ల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని, ప్రత్యేక నిధులు కేటాయించి ఆ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయాలపై స్పందించిన మంత్రి ప్రణాళిక బద్ధంగా ప్రత్యేక నిధులు కేటాయిస్తామని తెలిపారు. పట్టణ కౌన్సిలర్లు పెరం సైదేశ్వర రావు, వెదులాపురి సైదా, నకిరికంటి వెంకట్,దువ్వల రామకృష్ణ, నాయకులు నోముల రఘు, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల దినోత్సవం జాతికి మేల్కొలుపు

విశాలాంధ్ర -పెనమలూరు: జాతీయ ఓటర్ల దినోత్సవము జాతికి మేల్కొల్పని, ఓటు హక్కును వినియోగించుకోవడం మనందరి బాధ్యత అని ఉయ్యూరు రెవిన్యూ డివిజనల్ అధికారి బి.ఎస్.హేలా షారోన్ అన్నారు. నియోజకవర్గ స్థాయి జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పెనమలూరు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఘనము గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి బి.ఎస్.హేలా షారోన్ ముఖ్య అతిథి గా విచ్చేసి ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యత ను వివరించారు. ఈ కార్యక్రమంలో ఓటు హక్కు కలిగియున్న 10 మంది వృద్ధులకు సన్మానము, నూతన ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా సుమారు 50 మంది అత్యుత్తమ ప్రతిభ కనపరచిన బూత్ లెవెల్ అధికారులకు సన్మానము చేశారు. ముగ్గుల పోటీలు, వ్యాస రచన, డ్రాయింగ్ కా%శీ%పిటేషన్, వక్తృత్వ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో బి.ఎస్.హేలా షారోన్, తహశీల్దారు గోపాల కృష్ణ, ఎండిఓ కనకమహలక్ష్మి, పెనమలూరు హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు భవాని, ఎన్నికల విభాగపు అధికారిణి ఎ.ఎన్.ఎస్.కె.రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

దేశ తలరాత మార్చే వజ్రాయుధం ఓటు

విశాలాంధ్ర-పెడన : దేశ తలరాతను మార్చే వజ్రాయుధం ఓటు అని తహసీల్దార్ కూనపరెడ్డి అనిల్ కుమార్ అన్నారు. పట్టణంలో బట్ట జ్ఞాన కోటయ్య జిల్లా పరిషత్ హై స్కూల్ లో శనివారం 15వ జాతీయ ఓటర్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత విద్యార్థులు హై స్కూల్ నుండి రైల్వే గేట్ వరకు ర్యాలీ నిర్వహించి రైల్వే గేట్ సెంటర్లో మానవహారం ఏర్పడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మన్నెం గోపాలరావు, పట్టణ టిడిపి అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య, కౌన్సిలర్ పిచ్చుక సతీష్ బాబు ఉపాధ్యాయ సంఘ నేత ఉమామహేశ్వరరావు ఓటు ప్రాధాన్యతను దానిని వినియోగించుకోవలసిన ఆవశ్యకతను వివరిస్తూ ప్రసంగాలు చేశారు. సీనియర్ ఓటర్లను ఘనంగా సన్మానించారు. బిఎల్ఓలు, ఉపాధ్యాయులు, మున్సిపల్ ఉద్యోగులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

విశాలాంధ్ర-గన్నవరం: స్థానిక వెంకటేశ్వర థియేటర్ సెంటర్, జాతీయ ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.. ఈ ప్రమాదంలో వికలాంగుడు అయిన పాదచారుడు గుర్రం శేషు (65) అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడు రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొని మరి ముందు చక్రం మృతుని శరీరంపై ఎక్కడం వలన అక్కడికక్కడే మరణించాడు. మృతుడు రాజీవ్ నగర్ కాలనీ నివాసిగా గుర్తింపు. మృతునికి భార్య,ఒక కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని స్థానిక గవర్నమెంట్ హాస్పటల్‌కు తరలించి, వివరాలు నమోదు చేసుకున్నారు.

నూతన వధూవరులతో వికాస్

విశాలాంధ్ర-అవనిగడ్డ: మాజీ ఎంపీపీ దిడ్ల ప్రసాద్ కుమారుడు వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తనయుడు యువ నాయకుడు సింహాద్రి వికాస్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. అవనిగడ్డ ఒకటవ వార్డులోని శీతాయలంక ఆర్సిఎం చర్చిలో జరిగిన వివాహ వేడుకల్లో శనివారం వికాస్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈయన వెంట పలు హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు అవనిగడ్డ కోడూరు మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నగరంలో రాచరికం చిత్ర యూనిట్ సందడి

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : విజయవాడ నగరంలో రాచరికం చిత్ర యూనిట్ సందడి చేసింది. జనవరి 31వ తేదీన విడుదల కానున్న తమ చిత్రాన్ని ప్రేక్షకులు వీక్షించి ఆదరించాలని హీరో విజయ్ శేఖర్ కోరారు. మొగల్రాజపురం లోని ఒక హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిత్ర హీరో విజయ్ శేఖర్ మాట్లాడుతూ రాయలసీమ నేపథ్యంలో రాచరికం చిత్రాన్ని నిర్మించడం జరిగిందన్నారు. ప్రముఖ హీరో వరుణ్ సందేశ్ ఈ చిత్రంలో విలన్ పాత్రలో మొదటి సారిగా నటిస్తున్నారని, ఆయన నటన చిత్రానికి హైలెట్ గా ఉంటుందని తెలిపారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. అనంతరం హీరోయిన్ అప్సర రాణి మాట్లాడుతూ కనకదుర్గమ్మ దర్శనంతో సినిమాకు ప్రమోషన్స్ ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

ఫస్ట్ మెస్సీయ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర- విజయవాడ : ఎస్ఈ ఆర్ సెంటర్ ప్రసాదంపాడు విజయవాడలోని ఫస్ట్ మెస్సీయ ఫెలోషిప్ ఆధ్వర్యంలో రమేష్ హాస్పిటల్స్, ఊపిరి హాస్పిటల్స్, కృష్ణ సాయి డెంటల్, వాసన్ ఐ కేర్, ఇతర ప్రముఖ వైద్యుల సహకారంతో ఈ నెల 25న ఉదయం 9 గంటలకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఫస్ట్ మెస్సీయ ఫెలోషిప్ కార్య నిర్వాహకులు డా. సజ్జా ప్రసాద రావు ప్రార్థనతో ప్రారంభించారు. ఈ శిబిరంలో 600 మంది పేద ప్రజలకు నిపుణులైన ప్రముఖ వైద్యుల ద్వారా గుండె, ఊపిరితిత్తులు, దంత, ఎముకలు, కీళ్ళ వ్యాధులు, నరములు, గైనకాలజీ, నేత్ర పరీక్ష మరియు ఇతర సాధారణ వ్యాధులకు వైద్య పరీక్షలు చేసి మందులను ఉచితంగా అందించారు. అనేకమంది రోగులు చికిత్స ద్వారా సలహాలు, సూచనలు వైద్యుల పర్యవేక్షణలో పొందారు. బీపీ, షుగరు, పలు రకాల పరీక్షలు ఉచితంగా చేశారు. ఈ సంస్థ ద్వారా పేదవారికి కుట్టుమిషన్ల శిక్షణ, అవసరతలో ఉన్న వారికి కావలసిన దుస్తులు, ఆహారం ఉచితంగా అందిస్తున్నారు. స్లమ్ ఏరియాలోని విజయవాడ ప్రజలకు మరికొన్ని శిబిరాలు ఏర్పాటు చేస్తామని నిర్వాహకులు చెప్పారు. కార్యక్రమ నిర్వాహణకు సహకరించి సేవలందించిన డా. గౌతమ్ (ఆర్థో), డా. రమ్య శ్రీ (గైనిక్), డా. ప్రభు కుమార్ (జనరల్), డా. లక్ష్మీ సింధూర (జనరల్), డా. వెంగబాబు (కార్డియాలజీ), డా. ప్రజ్ఞ శ్రీ (న్యూరాలజీ), డా. శ్రీ రఘురాం (పల్మనాలజీ) డా. లీలా కృష్ణ మోహన్ (కృష్ణ సాయి డెంటల్), డా. రోహిత (అపోలో డెంటల్ క్లినిక్),డా. దిలీప్ కుమార్, డా. జాషువా, డా. చైతన్య, వాసన్ ఐ కేర్ వైద్య ప్రతినిధులకు మరియు వాలంటీర్లకు మెస్సీయ ఫెలోషిప్ వ్యవస్థాపక అధ్యక్షులైన సజ్జా ఎలియాజరు, కన్వీనర్ కోడూరు శ్రీనివాస రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. రావెళ్ళ దివ్య ఫస్ట్ మెస్సీయ ఫెలోషిప్ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

ఓటు హక్కు పై అవగాహన కల్పించాలి: మేయర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ఓటు హక్కుపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పిలుపునిచ్చారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మేయర్ శనివారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద కార్పొరేషన్ సిబ్బందితో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఓటు వేయడం అందరి బాధ్యతని, 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులందరూ యువ ఓటర్లుగా వారి పేర్లను నమోదు చేయించుకోవాలన్నారు. ఓటర్ల నమోదు ప్రక్రియ గురించి ప్రతి ఒక్కరికి తెలియటం ఎంతో ముఖ్యమైనదని, వీటి గురించి అవగాహన కల్పించడమే కాకుండా ఓటు ప్రాముఖ్యతను వాళ్ళకి తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకౌంట్స్ ఆఫీసర్ బి.సత్యనారాయణ, సూపరింటెండింగ్ ఇంజనీర్ పి.సత్యనారాయణ, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేష్‌బాబు, మేనేజర్ ఏయూబి.శర్మ, కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో పట్టణ ప్రణాళిక విభాగాలు కీలకం: విద్యుల్లత

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో పట్టణ ప్రణాళిక విభాగా కీలకమని ఏపీ పట్టణ మరియు గ్రామీణ ప్రణాళిక శాఖ డైరెక్టర్ విద్యుల్లత తెలిపారు. ఏపీ పట్టణ ప్రణాళిక ఉద్యోగస్తుల సంఘం క్యాలెండర్, డైరీ ఆవిష్కరణను మంగళగిరిలోని లిటిల్ విలేజ్ ఫంక్షన్ హాల్ వద్ద ఆ శాఖ డైరెక్టర్ విద్యుల్లత ఆవిష్కరించారు. గత 35 ఏళ్లుగా అవిరళంగా కొత్త విషయాలను అందించేలా ప్రచురించబడుతున్న క్యాలెండర్, సమాచారంతో కూడిన డైరీకి ఆమె ప్రశంసలు తెలిపారు. పట్టణ ప్రణాళిక విభాగం పనితీరులో కొత్తగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రణాళిక సిబ్బంది మార్పును స్వీకరించి, ప్రణాళిక విభాగం గౌరవాన్ని మరింత పెంచేలా కృషి చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీ పట్టణ మరియు గ్రామీణ ప్రణాళిక శాఖ అదనపు డైరెక్టర్ బి.శ్రీనివాసులు, డిప్యూటీ డైరెక్టర్లు కెవి.రంగరాజు, కె.హరిదాసు, ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రణాళిక ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షులు వేంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు అబ్దుల్ సత్తార్, శ్రీనివాసులు, జనరల్ సెక్రెటరీ పి.మోహన్‌బాబు, రాష్ట్ర నాయకులు వసీం బేగ్, సభ్యులు, డిటీసీపీ ఆఫీసు సిబ్బంది, వివిధ పురపాలక సంఘాల టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ ఓటర్ల దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో జిల్లా స్థాయి కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. నగరంలోని వివిధ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులచే స్థానిక లక్ష్మీ టాకీస్ సెంటర్ నుండి జిల్లా పరిషత్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని డీఆర్ఓ కె. చంద్రశేఖర రావు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఓటు విలువ తెలుసుకో ఓటుహక్కు మనందరి బాధ్యత వంటి నినాదాలతో విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞ చదివి అందరితో ప్రతిజ్ఞ చేయించారు. మన దేశానికి స్వాతంత్ర్యం రాకముందు అందరికి ఓటుహక్కు లేదని, స్వాతంత్ర్య అనంతరం 1950లో భారత ఎన్నికల సంఘం ఏర్పడిందని, అందరికీ ఓటుహక్కు కల్పించడంతో పాటు ఓటుహక్కు ప్రాధాన్యత, ఓటు వేయడం పట్ల అవగాహ న కల్పించి అనేక కార్యక్రమాలు చేపట్టటం వలన గత ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా 65 శాతం పోలింగ్ నమోదు కాగా ఆంధ్రప్రదేశ్‌లో 85 శాతం వరకు మన జిల్లాలో 87 శాతం పోలింగ్ నమోదయిందన్నారు. ప్రాథమిక హక్కుల కోసం పోరాడినట్లుగానే ఓటు వేయడం మన ప్రాథమిక పక్కుగా ప్రతి ఒక్కరూ గుర్తించాలని, ఓటర్ల డేటా ప్రకారం ఓటర్ల శాతం తక్కువగా ఉందని, దీన్ని మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు.

28న మెగా జబ్ మేళా

విశాలాంధ్ర -గన్నవరం: నియోజకవర్గ నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలను కల్పించాలనే సదుద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో ఈ నెల 28న రోటరీ క్లబ్, గన్నవరంలో సుప్రసిద్ధ అమర రాజా గ్రూప్ సంస్థ ప్రతినిధుల బృందం ఈ జాబ్ మేళా ద్వారా తమ సంస్థలో పనిచేయడానికి మిషిన్ ఆపరేటర్ ఉద్యోగాల కొరకు తగిన అభ్యర్థులను ఇంటర్వ్యూ పద్ధతి ద్వారా ఎంపిక చేయడం జరుగుతుంది. అభ్యర్థులకు ఉండవలసిన విద్యార్హతలు 10 వ తరగతి పాస్/ఫెయిల్, ఇంటర్మీడియట్, ఐ.టి.ఐ (ఏ కోర్సైనా అర్హులే) ఐ.టి.ఐ తో పాటు ఒక సంవత్సరం అప్రెంటిస్ ట్రైనింగ్ సర్టిఫికెట్ ఉన్న వారికి - నెలకు రూ. 22000/- వేతనం ఇవ్వబడుతుంది ఖాళీల సంఖ్య : 1000 కు పైగా ఉద్యోగ అవకాశాలు కలవు. ఎంపికైన అభ్యర్థులు చిత్తూరు లోని అమర రాజా సంస్థ వద్ద పనిచేయవలసి ఉంటుంది. ఎంపికైన అభ్యర్థులకు జీతంతో పాటు అదనంగా భోజనం మరియు వసతి సౌకర్యం కల్పించబడుతుంది. జీతం వివరాలను పైన తెలిపిన పోస్టర్‌లో పేర్కొనడం జరిగింది.

బియ్యం బహిరంగ వేలం: జేసీ

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : ప్రజా పంపిణీ వ్యవస్థలో 6ఎ కేసుల్లో స్వాధీనం చేసుకున్న 739.11 క్వింటాళ్ల బియ్యాన్ని జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ చాంబర్ వద్ద ఈ నెల 31వ తేదీ ఉదయం 10.30 గంటలకు వారి పర్యవేక్షణలో బహిరంగవేలం వేయడం జరుగుతుందని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనే వారు ముందురోజు అనగా 30వ తేదీన జిల్లా పౌరసరఫరాల అధికారి కార్యాలయం మచిలీపట్నం లో ఉన్న శాంపిల్ పిడిఎస్ బియ్యాన్ని పరిశీలించుకొని వేలం రోజు అనగా 31వ తేదీ ఉదయం 10 గంటల లోపు దరావత్తు కింద రూ. 50 వేలు చొప్పున జిల్లా పౌర సరఫరాల అధికారికి చెల్లించి నిర్దిష్ట నమూనాలో దరఖాస్తులను సమర్పించి వేలంపాటలో పాల్గొనవచ్చని అన్నారు. వేలంపాటలో పాల్గొనే వారు విధిగా తమ జీఎస్టీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ప్రతిని ధరావత్తు సొమ్ముతో పాటు వేలంపాట సమయంలో సమర్పించ వలసి ఉంటుందన్నారు. 6-ఎ కేసులు నమోదు అయి పెండింగ్‌లో ఉన్నవారు వేలంపాటలో పాల్గొనేందుకు అనర్హులని తెలిపారు.

కలుషిత జలం.. కన్నుమూసిన మీనం

విశాలాంధ్ర-విస్స న్నపేట : చెరు వులో నీరు కలుషితంగా మార టంతో చెరువులో పెరుగుతున్న చేపలన్నీ చనిపోయిన సంఘటన శుక్రవారం వెలుగుచూసింది. వివరాల్లోకి వెళితే...స్థానిక కోనేరు చెరువు విస్సన్నపేట గ్రామం మధ్యలో ఉంది. ఈ చెరువులో చేపలు పట్టుకునే హక్కులను విస్సన్నపేట పంచాయతీ అధికారులు వేలం ద్వారా పలగాని మాధవరావు అనే వ్యక్తికి అప్పగించారు. నాటి నుంచి చెరువులో చేపలను వేసి, ఆయన రోజు మేత వేసి, పెంచుతున్నారు. ఈ క్రమంలో ఒక్కసారిగా శుక్రవారం చెరువులోని నీరంతా ఆకుపచ్చ రంగులోకి మారిపోవటం, చేపలన్నీ ఒక్కసారిగా చనిపోయి తేలటం గుర్తించారు. స్థానికులు పెద్దఎత్తున ప్లాస్టిక్ వ్యర్థాలను ఈ చెరువులో వేయటం, లేదా చెరువుకు సమీపంలో ఉన్న ఒక పాల శీతలకేంద్రం నుంచి రసాయనాలను ఈ చెరువులోకి వదలటం కారణంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. కలుషితమైన చెరువు నీరు భూమిలోకి ఇంకి, భూగర్భజలం కలుషితమవుతుందనే భయాందోళన ప్రజల నుంచి వ్యక్తమవుతోంది. చెరువు చుట్టూ నివాసాలు ఉండటం, ఒక కార్పొరేట్ స్థాయి విద్యాసంస్థ ఉండటంతో ఇక్కడ ముందుజాగ్రత్త చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేస్తున్నారు.

Share Certificates Lost

It is notified for the information that my Share Certificates of KCP Sugars & Industries Corporation Ltd., Folio No.CE00046 & Certificate No. 365, Dist No's. 1590591 to 1599950 (9360 Shares) misplaced from my Scooter at Patamata Rythu Bazar and I am unable to trace it and request to handover to the below mentioned address. If found by any body.

Name : Chalasani Krishna Prasad
Flat No. 101, Brindavan Residency, Bharat Gas Godown Road, LIC Colony, Vijayawada. Cell: 9848333789

అవార్డు అందుకున్న కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం నిర్వహించిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో 2024 సంవత్సరానికి బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డును రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ అందుకున్నారు. గత ఏడాది కృష్ణాజిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారిగా 2024 సార్వత్రిక ఎన్నికల నిర్వహణ, తప్పులు లేని ఖచ్చితమైన ఓటర్ల జాబితా రూపొందించడంలో అత్యుత్తమ పనితీరు కనపరచినందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డుకు మన కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీని ఎంపిక చేశారు. ఇది మన జిల్లా ప్రజలు గర్వించదగిన విషయం.

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర - గుడివాడ : నియోజక వర్గ పరిధిలోని కార్మిక వర్గాల సంక్షేమానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శనివారం మీ కోసం మీ వెనిగండ్ల పర్యటనను ఎమ్మెల్యే రాము నిర్వహిం చారు. పట్టణంలోని సత్యనారాయణపురం, గౌరీశంకరపు రంలో ఎమ్మెల్యే రాము పర్యటన నిర్వహించారు. ఎమ్మెల్యే రాము పలు ప్రాంతాల్లో సమస్యలపై స్థానికులతో మాట్లాడి తెలుసుకున్నారు. అనతరం ఏలూరు రోడ్డులోని ఆర్కే కాంప్లెక్స్ వద్ద తాపీ కార్మికులతో మాట్లాడి కార్మిక వర్గాలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్మిక వర్గాల శ్రేయస్సుకు సీఎం చంద్రబాబు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వి నియోగం చేసుకోవాలన్నారు. టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, రాము వ్యక్తిగత సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డు అందుకున్న ఆర్డీవో

విశాలాంధ్ర-నందిగామ : ఓటర్ల నమోదు ప్రక్రియలో ఉత్తమ అవార్డుకు ఎంపికైన నందిగామ ఆర్డీవో కే బాలకృష్ణను ఆంధ్రప్రదేశ్ సీఎస్ విజయానంద్ అభినందించారు. 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తుమ్మలపల్లి కళా క్షేత్రం,విజయవాడ నందు జరిగిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సి ఎస్) విజయానంద్ చేతుల మీదుగా ఉత్తమ ఓటురు నమోదు అధికారి(ఈ ఆర్ వో) అవార్డును ఆయన అందుకున్నారు ఈ సందర్భంగా పలువురు అభినందించారు

సిద్ధార్థ విద్యాసంస్థల వార్షికోత్సవం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: స్థానిక సిద్ధార్థ విద్యా సంస్థల వార్షికోత్సవాన్ని శనివారం విద్యాసంస్థల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత మూడు దశాబ్దాలుగా తమ విద్యాసంస్థలు సాధించిన ప్రగతి, భవిష్యత్తులో విద్యాభివృద్ధికి చేపట్టనున్న చర్య లను సంస్థ చైర్మన్ మేడా మోహనరావు వివరించారు. తమకు సహకరిస్తున్న ఈప్రాంత వాసులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు ప్రదర్శించారు. కార్యక్రమంలో డైరెక్టర్ మేడా శ్రీహర్ష, పలువురు ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్యంపై ప్లాస్టిక్ కాలుష్యం తీవ్ర ప్రభావం

శ్రీనివాస యాదవ్

విశాలాంధ్ర-విజయవాడ: ప్లాస్టిక్ కాలుష్య ప్రభావంతో మానవుని మనుగడకు ఎంతో ముప్పు పొంచిఉందని దీనిపై అవగాహన అవసరమని టూరిజంశాఖ డిప్యూటీ ఇంజనీర్ శ్రీనివాస యాదవ్ అన్నారు. ప్లాస్టిక్ కాలుష్యంపై ప్రజా ప్రగతి ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం పున్నమి ఘాటు వద్ద అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్య ప్రభావానికి గురైన రొయ్యలు, చేపలు మొదలైనవి సముద్ర ఆహారం వినియోగించడం వలన మనుషుల హార్మోన్సపై, పునరుత్పత్తిపై కూడా ప్రభావితం చేస్తున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ వినియోగం సాధ్యమైనంత వరకు తగ్గించాలని, వినియోగించిన ప్లాస్టిక్కు సరైన పద్ధతిలో విసర్జించాలని అన్నారు. సీనియర్ జర్నలిస్టు నాగరాజు మాట్లాడుతూ ఈ ప్లాస్టిక్ కాలుష్యం వల్ల సముద్ర గర్భంలో 1500 రకాల జీవ రాసులు అంతరించి పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మైక్రో ప్లాస్టిక్ మూలాలు నీటి లోపల, భూమి లోపల ప్రవేశించడం వలన అవి ఆహార వలయంలో ప్రవేశించి ప్రజా ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాలను చూపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొని కియో మోటార్స్ సీఈవో రవ్య , సీనియర్ మేనేజర్ మారుతి, స్థానిక కార్పొరేటర్ ఆంజనేయ రెడ్డి,ప్రజాప్రతి ట్రస్ట్ చైర్మన్ శ్రీనివాసులు, అపార్ట్మెంట్ ప్రతినిధులు ఇంద్ర ఎంక్లేవ్ సెక్రటరీ శరత్ చంద్ర, శ్రీనివాస్ అపార్ట్మెంట్స్, బొమ్మరిల్లు అపార్ట్మెంట్స్ ప్రతినిధులు, వివిధ ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు కృష్ణా నది తీరంలో పున్నమి ఘాట్ వద్ద ప్లాస్టిక్ విసర్జితాలను శుభ్రం చేశారు.

గణతంత్ర వేడుకలకు పటిష్ట బందోబస్తు

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. శుక్రవారం విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్వీ. రాజశేఖరబాబు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేడియం పరిసర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భద్రతా పరంగా ఎటువంటి చిన్ని లోపాలు లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని తగిన భద్రత చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్ ఏడీసీపీ ఏవీఎల్ ప్రసన్నకుమార్, ఏసీపీలు, సీఐలు ఉన్నారు.

జాతీయ ఓటర్ల దినోత్సవం

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ మండలంలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలను నిర్వహించారు. దీనిలో భాగంగానే తాసిల్దార్ కే.మస్తాన్ పర్యవేక్షణలో మండలంలోని 21 గ్రామాల్లో గల 54 పోలింగ్ కేంద్రాలలో 54 మంది సీనియర్ ఓటర్లను, 54మందికొత్తఓటర్లనుశాలువాలతో పండ్లతో అభినందిస్తూ సత్కరించారు. కళాశాలలో విద్యార్థులతో ప్లేకార్డుల ప్రదర్శనఓటు యొక్క ప్రాథమిక తెలియపరుస్తూ నినాదాలతో ర్యాలీలు నిర్వహించారు. అలాగే ఓటు యొక్క ప్రాముఖ్యతను తలియపరిచేవిధంగాచిత్రలేఖనం, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. మొవ్వ తాసిల్దార్ కార్యాలయంలో ఐదుగురు సీనియర్ ఓటర్లను సత్కారించారు.

రైల్వే ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావుకు పోలీస్ మెడల్

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్): దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని సికింద్రాబాద్ సంచాలన భవన్ లో స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ ఇన్ స్పెక్టర్ గా పని చేస్తున్న దొంతగాని శ్రీనివాసరావు ఇండియన్ పోలీస్ మెరిటోరియస్ మెడల్ కు ఎంపికయ్యారు. రిపబ్లిక్ డే వేడుకల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. శ్రీనివాసరావు 1996 ఎస్ఐగా రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ లో చేరారు. తన 29 ఏళ్ల సర్వీసులో అత్యుత్తమ పనితీరు కనబరిచి పలు అవార్డులు, ప్రశంసా పత్రాలు పొందారు. ప్రతిష్టాత్మక ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపికైన శ్రీనివాసరావు ను పలువురు అధికారులు, సహచరులు, మిత్రులు ప్రత్యేకంగా అభినందించారు.

ఇటుక బట్టీలను నిర్మూలించండి

విశాలాంధ్ర-అవనిగడ్డ: మండల పరిధిలోని ఇటుక బట్టీలను సత్వరమే నిలుపుదల చేయాలంటూ తహశీల్దార్ నాగమల్లేశ్వరరావుకు దక్షిణ చిరువలంక గ్రామస్తులు శనివారం వినతి పత్రం సమర్పించారు. వ్యవసాయ భూములోని మట్టిని తవ్వడం పెద్దపెద్ద గుంటలు ఏర్పాటు చేసుకుని ఇటుక బట్టీలు నిర్వహించి ఇటుకలను కాల్చడంతో దీనివలన కళ్ళనిండా దుమ్ము దూళి మసీ పడి శ్వాసకోశ వదల కోశా కు సంబం ధించిన వ్యాధులు వస్తున్నాయని, వెంటనే నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఇసుక బట్టీలను నిర్మూలించాలని వినతి పత్రంలో కోరారు,

ఆటో డ్రైవర్లు బాధ్యతగా వాహనాలు నడపాలి

విశాలాంధ్ర-విజయవాడ, (గాంధీనగర్): ప్రయాణికులను గమ్య స్థానాలకు చేర్చే విషయంలో డ్రైవర్ల భద్రతగా భావించి వాహనాలను జాగ్రత్తలు పాటిస్తూ నడపాలని ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఏ.మోహన్ పేర్కొన్నారు. 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం సందర్భంగా ఐఎఫ్టియు ప్రగతిశీల ఆటో కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్లో జరిగిన రోడ్డు భద్రతా సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ నగరంలో రోడ్లు పెరగక పోయినా వాహనాలు విపరీతంగా పెరిగాయని ఈ కారణంగా రద్దీ ఏర్పడి ట్రాఫిక్కు అంతరాయం కలుగుతుందని అన్నారు. ఈ పరిస్థితులలో వాహనదారులు అందరూ వ్యక్తిగతంగా బాధ్యత తీసుకొని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, సీటింగ్ కెపాసిటీకి మించి ప్యాసింజర్లను ఎక్కించుకోరాదని హిత బోధ చేశారు.ప్రగతిశీల ఆటో కార్మిక సంఘం అధ్యక్షులు డి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో మరో ముఖ్యఅతిథి అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) ఏ.వి.ఎల్ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ప్రతి డ్రైవరు తన కుటుంబానికి ముఖ్యంగా తన పిల్లలకు హీరోలా ఉండాలన్నారు. వాహనదారులే ముందుగా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సభలో ఆర్టీవో ప్రవీణ్ , ఆర్టీవో వెంకటేశ్వరరావు రవాణా శాఖ ఉద్యోగుల సంఘం జోన్ 2 అధ్యక్షులు ఎమ్ రాజబాబు , మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎండి అలీ , ఐ ఎఫ్ టు యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.పోలారి, జిల్లా అధ్యక్షులు ముని శంకర్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సిహెచ్ పెద్దిరాజు, పింగళి రమణ, వై.అప్పా రావు, డి శ్రీధర్ బాబు, సి.హెచ్.యాదగిరి, పి రఫీ, ఆర్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్కు ఉత్తమ పురస్కారం

విశాలాంధ్ర-విజయవాడ: ఓటు నమోదు చేసుకునేం దుకు వినూత్నమైన కార్యక్రమాలు నిర్వహించిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశకు ఉత్తమ ఎన్నికల పనితీరు పురస్కారం-2024 వరించింది. శనివారం విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. అత్యంత పారద ర్శకంగా ఓటర్ల జాబితా రూపకల్పన, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేందుకు నిర్వహించే వినూత్న కార్యక్రమాలు, ఓటర్లను జాగృతం చేయడం తదితర అంశాల్లో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు అవార్డు దక్కింది. ఈ సందర్భంగా కలెక్టర్ను సీఎస్ విజయానంద్, మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్, జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఎ.వెంకటేశ్వరరావు, అధికారులు అభినందించారు.

ఉత్తమ నడవడికతో ఎదగాలి

విశాలాంధ్ర - చల్లపల్లి : విద్యార్థులు ఉత్తమ నడవడికతో ఎదగాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శనివారం చల్లపల్లి విజయ క్రాంతి జూనియర్ కళాశాలలో ఫేర్ వెల్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ మార్కులు సాధనే పరిపూర్ణ జ్ఞానం కాదని, విద్యార్థులు పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం కూడా పొందాలని సూచించారు. క్రమశిక్షణ కలిగిన శీలవంతమైన విద్యను అభ్యసించాలని సూచించారు. ఈ సందర్భంగా ఉత్తమ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. ఎంపీపీ కోట విజయ రాధిక, జడ్పీటీసీ రాజులపాటి కళ్యాణి, సీఐ కే.ఈశ్వర రావు, కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు విస్సంశెట్టి మొగిలేశ్వర గుప్తా, గ్రామ ప్రముఖులు అడపా రాంబాబు, విద్యాసంస్థ చైర్మన్ దుట్టా ఉమా మహేశ్వర రావు, ప్రిన్సిపాల్ దుట్టా శివరామ ప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

గోకులం షెడ్లు ప్రారంభం

విశాలాంధ్ర-కూచిపూడి: రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల ప్రయోజనాల కోసం, అభివృద్ధి కోసం గోకుల షెడ్లు జాతీయ గ్రామీణ హామీ ఉపాధి పథకం ద్వారా ఆదుకుంటోందని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. మొవ్వ మండలం చినముత్తేవిలో 1.15 లక్షల రూపాయలతో పాడి రైతు సుగ్గన వెంకటేశ్వరరావు నిర్మించిన గోకులషెడ్డును శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆ ఆరైతుతోపాటు సర్పంచ్ కొమ్ముసౌదామని, ఎంపీటీసీ భాగ్యలక్ష్మి, ఎన్ఆర్ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ కే నాగలక్ష్మి, గ్రామ తెలుగుదేశం అధ్యక్షుడు భోగాది నాగేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ బండి వీరయ్య, గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు

తహశీల్దారుకు అవార్డు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: గత ఎన్నికల సమయంలో సమ ర్థవం తంగా విధులు నిర్వర్తిం చిన ఎన్ని కల అధికారులను ప్రభుత్వం ఉత్తమ ఎన్నికల అధికారులుగా ఎంపిక చేసింది. విస్సన్నపేట తహశీల్దారు కె.లక్ష్మీ కల్యాణి ఎన్నికల నిర్వహణలో సమర్ధవంతంగా పని చేయటంలో జిల్లాస్థాయిలో ఉత్తమ అధికారిగా ఎన్నికయ్యారు. ఆమె గవర్నర్ చేతుల మీదుగా అవార్డును స్వీకరించనున్నారు.